







నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

మంగళవారం 19, ఆగస్టు, 2025




- భద్రాద్రి రాముని సాక్షిగా చరిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం
- ఈ నెల 21న చంద్రుగొండకి సీఎం
- బెండలంపాడు గ్రామంలోసీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 27 ఇళ్ల గృహప్రవేశం
- లక్ష మందితో భారీ సభ
- ప్రెస్ మీట్‌లో వివరాలను వెల్లడించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి

# పేదల చిరకాల వాంఛ
# నెరవేరుతోంది

చంద్రుగొండ, సూర్య(మేజర్ న్యూస్)-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలంపాడు గ్రామం లో ఈనెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు హాజరుకానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు మరియు అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు రామదాస్ నాయక్, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టరాగమయితో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గడిచిన పది సంవత్సరాల కాలంలో పేదలకు ఇల్లు అన్న కల కలగానే మిగిలిపోయింది అని అన్నారు. 2వ పేజీలో...



- 24/7 సిసి కెమెరాలతో పటిష్ట నిఘా
- ఆకేరు, మున్నేరు వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## వరద పరిస్థితిపై ముందస్తు అంచనాకు
# సిసి కెమెరాల ద్వారా
# పర్యవేక్షణ

ఖమ్మం సూర్య బ్యూరో : గత సంవత్సర అనూహ్య వరదలను దృష్టిలో పెట్టుకొని ముందస్తు జాగ్రత్తలకు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో ఆకేరు, మున్నేరు ల వద్ద ఏర్పాటుచేసిన సిసి కెమెరా ల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, గత సంవత్సర అనూహ్య వరదల దృష్ట్యా ముందస్తుగానే వరద పరిస్థితి తెలుసుకొని, సహాయక చర్యలు చేపట్టే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇకపై వరదల గురించి, ముందస్తుగా తెలియడానికి ఆకేరు వాగుకు సంబంధించి తిరుమలాయపాలెం మండలం తిప్పారెడ్డిగూడెం వద్ద, మున్నేరు కు సంబంధించి దోర్నకల్ వద్ద సోలార్ డే అండ్ నైట్ విజన్ కెమెరాలు ఏర్పాటుచేసి, 24/7 గంటలు పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. 2వ పేజీలో...



## అర్హులందరికీ ఇందిరమ్మ
# ఇల్లు మంజూరు చేస్తాం..

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- మండలంలో మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన
- హారతులతో స్వాగతం పలికిన మహిళలు
- రూ 8 కోట్ల95 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- టేకులపల్లి మండలంలో ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలిసి రెవెన్యూ,గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం విస్తృతంగా పర్యటించారు. మండలంలో ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. 2లో



## భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగంను అలెర్ట్ చేసిన కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్ )- బంగాళాఖాతం అల్పపీడన ద్రోణి తో ఎగువ ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం క్రమక్రమంగా పెరుగుతు వస్తుంది.. తెలంగాణ సరిహద్దు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా, సతీష్ ఘడ్ రాష్ట్రాల్లో సైతం భారీ వర్షాలు కురుస్తుండడంతో తమ ఇండ్ల నుండి ప్రజలు బయటకు వెళ్లే పరిస్థితి కనిపించడం లేదు. 2లో



## ఖమ్మం జిల్లాలో
## యూరియా కొరత లేదు...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- గతం కంటే అధికంగా 3250 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా
- ప్రస్తుత అవసరాలకు మాత్రమే రైతులు యూరియా కొనుగోలు చేయాలి
- 15 రోజులకు ఒకసారి 2 దఫాలుగా యూరియా చల్లితే మెరుగైన ఫలితాలు
- యూరియా సరఫరాపై టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్

7లో



## యూరియా సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- రైతులు ప్రస్తుత అవసరాల మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలి
- యూరియా డైవర్ట్ కాకుండా పటిష్ట చర్యలు
- ఖమ్మం జిల్లాలో యూరియా కొరత లేదు.. రైతులు ఆందోళన చెందవద్దు
- యూరియా, ఎరువుల లభ్యతపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి తుమ్మల

7లో

# పేదల చిరకాల వాంఛ నెరవేరుతోంది






మొదటి పేజీ తరువాయి

అయితే, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ పథకాన్ని పునఃప్రారంభించి, మొదటి విడతగా రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇండ్ల మంజూరుతో పేదవాడి చిరకాల వాంఛను ఈ పేదోడి ప్రభుత్వం అయినా ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. ఈ శ్రావణ మాసం, 21న శుభ ముహూర్తంలో ముఖ్యమంత్రి స్వయంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చంద్రుగొండ మండలం బెండలంపాడు గ్రామంలో గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు అని తెలిపారు. ఈ గ్రామంలో మొత్తం 312 ఇండ్లు మంజూరయ్యాగా, వాటిలో 72 ఇండ్లు పూర్తి అయ్యాయి. అందులో 27 ఇండ్లకు ముఖ్యమంత్రి చేతుల మీదగా గృహప్రవేశం జరగనుందని తెలిపారు. గతంలో ఏ పేదవాడికీ అందని ఇళ్లను ఇప్పుడు ఈ ప్రభుత్వం పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రతి అర్హునికి అందజేస్తుందని రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు రూ 22,500 కోటతో 4.5 లక్షల ఇళ్లలో, సుమారు 2.5 లక్షల ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. మిగిలిన ఇళ్లు కూడా ఇందిరమ్మ కమిటీల ద్వారా పారదర్శకంగా అర్హులైనవారికి ఎంపిక చేసి మంజూరు పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. భద్రాద్రి రాముని సన్నిధిలో గతంలో ఈ పథకాన్ని ప్రారంభించామని మళ్ళీ ఈరోజు అదే భద్రాద్రి నేలపై ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం జరగడం ఒక చారిత్రక ఘట్టం అని తెలిపారు. జిల్లాలో జరిగే ఈ మహోత్సవానికి సుమారు ఒక లక్ష మంది ప్రజలు పాల్గొంటారని తెలిపారు. ఈ బహిరంగ సభకు కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని గొప్ప విజయవంతం చేయాలని మనస్పూర్తిగా కోరుతున్నాను అన్నారు. అదే విధంగా 20వ తేదీ మధ్యాహ్నం నుంచే ఇక్కడ ఉండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తాను అని మంత్రి తెలిపారు. అధికారులు చిన్నచిన్న తప్పిదాలు కూడా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేదవాడి కలలను నిజం చేసే ఈ గృహప్రవేశోత్సవాన్ని ఘనవిజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 21 మధ్యాహ్నం రెండు గంటలకు చంద్రుగొండకు ముఖ్యమంత్రి చేరుకుంటారని, 2:10 బెండలంపాడు చేరుకుని 2:20 కు లబ్ధిదారుల ఇళ్ల వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారని, ఒక్కో ఇంటి వద్ద 15 నిమిషాలపాటు లబ్ధిదారులతో మాట్లాడే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 2:50 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం 3:00 గంటల నుంచి ప్రజాసభలో పాల్గొని ప్రసంగిస్తారని వివరించారు. ఈ సందర్భంలో పోలీస్ బందోబస్తు, వీఐపీల ప్రోటోకాల్, ప్రజా రాకపోకల నియంత్రణ వంటి అంశాలపై ఎస్పీ వివరాలు తెలియజేశారు. రెవెన్యూ శాఖ అదనపు కలెక్టర్ మొత్తం సమన్వయం చేపడతారని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే సమీపంలోని 30 కిలోమీటర్ల పరిధిలోని మండలాల నుండి ముఖ్యంగా మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్‌ఎస్ జిఎస్ ) సభ్యుల రాకపోకలపై ప్రత్యేక మొబిలైజేషన్ ప్రణాళిక రూపొందించామని తెలిపారు. ప్రధాన శాఖలవారీగా తగిన ఏర్పాట్లు చేయాలని, బాధ్యతలు విభజించినట్లు కలెక్టర్ జితేష్ వి పటేల్ వివరించారు. అదే విధంగా రోడ్ల మరమ్మత్తులు, బురద తొలగింపు, పిచ్చి మొక్కల నివారణ, డోజర్లు వినియోగం, స్టోన్ డస్ట్ వేసే పనులు సమయానికి పూర్తిచేయాలని, వర్షాల వలన మళ్లీ సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. 19వ తేదీ సాయంత్రానికల్లా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్, లైటింగ్, తాగునీరు, పార్కింగ్, ప్రజా సౌకర్యాలు, డయాస్ ఏర్పాటు, మీడియా కోసం ప్రత్యేక వేదిక, బారికేడింగ్, భద్రత వంటి అంశాలన్నీ విభాగాలవారీగా సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన రోజున ఎక్సైజ్, సిపిఓ, పోలీసు అధికారులు సమగ్రంగా పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు. అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వయంగా విచ్చేసి గృహప్రవేశాలలో భాగస్వాములు కావడం గిరిజనుల పట్ల ప్రభుత్వ కట్టుబాటుకు నిదర్శనం అని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయడం వలన ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని ఆయన అన్నారు. అధికారులందరూ తమ విధి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశలో ఒక చారిత్రక మైలురాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం మంత్రి కలెక్టర్, ఎస్పీ, శాసన సభ్యులతో కలిసి హెలిపాడ్, సభా ప్రాంగణం, ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీజీ ఐడిసి చైర్మన్ మువ్వ విజయ్ బాబు, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, ట్రైన్ కలెక్టర్ సౌరబ్ శర్మ, స్థానిక సంస్థల ఆదరణ పథకం విద్యాచందన, ఆర్డీవో మధు, అన్ని శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వరద పరిస్థితిపై ముందస్తు అంచనాకు సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షణ

మొదటి పేజీ తరువాయి



ఇట్టి కెమెరా లను కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్, కలెక్టర్ ఛాంబర్ కు అనుసంధానం చేసి, 24 గంటలు నీటి ప్రవాహం ప్రత్యక్షంగా చూస్తూ, ప్రమాద పరిస్థితిని ముందస్తుగా అంచనా వేసి, అవసరమైతే ముంపు ప్రాంతాల ప్రజలను ముందస్తుగా నష్టం వాటిల్లకుండా సురక్షిత ప్రాంతానికి లేదా పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లేలా చర్యలు చేపట్టవచ్చన్నారు. ఇట్టి కెమెరా తో అధికారులు తమ మొబైల్ ఫోన్ల ద్వారా పరిస్థితి ని పర్యవేక్షణ చేయవచ్చున్నారు. ఇప్పటికే మున్నేరు, ఆకేరు నదుల పరివాహక ప్రాంతాల సంబంధిత అధికారులతో వర్షం, వరద పరిస్థితిపై సమాచారం ఎప్పటికప్పుడు సేకరిస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. సిసి కెమెరాల ఏర్పాటుతో అధికారులు, లష్కర్ తదితర సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉంటూ, ప్రమాద పరిస్థితులను ఎదుర్కొనే అవసరం ఉండదన్నారు. ఖమ్మం కాల్వ ఒడ్డు లోని ఇదే తరహా సోలార్ డే అండ్ నైట్ విజన్ కెమెరా ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. నిరంతరం ఆకేరు, మున్నేరు ప్రవాహం, నీటి మట్టం కెమెరాల ద్వారా చూస్తూ, ముంపు ప్రాంతాల ప్రజలకు వరదల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఎంతో వెసులుబాటు కలుగుతుందని, అధికారులకు ముందస్తుగా సహాయ చర్యలు చేపట్టుటకు, ప్రజలు సురక్షితంగా ఉండే అవకాశం వుంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ డిఇ రమేష్ రెడ్డి, అధికారులు తదితరులు ఉన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగంను అలెర్ట్ చేసిన కలెక్టర్ జితేష్ వి పాటిల్

మొదటి పేజీ తరువాయి



రానున్న 36 గంటలు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలుస్తుంది. ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఏజెన్సీలో కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు, వంకలు, పొంగి, ప్రధాన రహదారుల పైకి వరద నీరు చేరడం తో భద్రాచలం నుండి దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం మండలాలకు ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ క్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పి రోహి త్ రాజ్ ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. భద్రాచలం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహించడంతో ప్రజలను గోదావరి అటువైపు వెళ్ళకుండా భారికేట్లు ఏర్పాటు చేశారు. పిల్లలు పెద్దలు ప్రజలు ఎవరు కూడా అటు వెళ్లకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అలర్ట్‌గా ఉండాలని పిలుపునిస్తూ అధికారులు గోదావరి ఉధృతను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ప్రజలకు సమాచారం అందించాలని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజా నష్టం, పశువు ల నష్టం జరగకుండా అలర్ట్ గా ఉండాలని ఆదేశించారు. ఈ క్రమంలో రెవిన్యూ పోలీస్ ప్రభుత్వ యంత్రాంగం అందుబాటులోకి వచ్చింది. ఎడతెరిపులేని వర్షాల నేపథ్యంలో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం ఉదయ%శీ% నుండి క్రమ క్రమంగా పెరుగుతూ మధ్యాహ్నం వరకు 36.50 అడుగులకు చేరుకొనగా ఎగువ ప్రాంతము నుండి ఆరు లక్షల నలభై వేల 123 క్యూసెక్కు నీటిని దిగువ ప్రాంతానికి విడుదల చేయగా, 3,గంటలవరకు 37.10 అడుగులకు చేరుకుని, ఎగు వ నుండి ఆరు లక్షల 64 వేల 609 క్యూసెక్కు నీటిని దిగువ ప్రాంతానికి విడుదల చేశారు.. ఇదే క్రమంలో సాయంత్రం ఐదు గంటల వరకు 37.70 అడుగులకు చేరింది.. 7లక్షల 9వేల 810 అడుగులలో ప్రవహిస్తు సాయంత్రము 6 గంటల వరకు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం38 అడుగులకు చేరుకుంది.. గోదావరి ఎగువ ప్రాంతాల ప్రాజెక్టుల నుండి 7 లక్షల 19వేల 875 క్యూసెక్కు నీటిని దిగువకు విడుదల చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఎప్పటికప్పుడు గోదావరి ఉధృతను వాతావరణ పరిస్థితులను అధికారుల ద్వారా తెలుసుకుంటూ అన్ని ప్రాంతాలను పరివేక్షణ చేస్తున్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం..

మొదటి పేజీ తరువాయి



మహిళలు హరతులతో స్వాగతం పలికారు అనంతరం ముత్యాలంపాడు క్రాస్ రోడ్ వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మెల్యే కోరం కనకయ్య, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లను కోరం సురేందర్ ఆధ్వర్యంలో గజమాలతో సత్కరించారు. పర్యటనలో భాగంగా మండలంలో 8 కోట్ల95 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహించారు. పాత తండ- రాంపురం గ్రామాల మధ్య ఎత్తైన వంతెన నిర్మాణానికి రూ 2 కోట్ల 50 లక్షలతో మంత్రి శంకుస్థాపన చేశారు. తావుర్య తండా – కొక్కతండ గ్రామాల మధ్య గల బీటీ రోడ్డు 1 కోటి 45 లక్షల నిధులతో కుడిన అభివృద్ధి పనికి శంకుస్థాపన చేశారు. పెట్రం చెలక స్టేజి – పెట్రంచెలక గ్రామ ప్రజల ఇబ్బందులు తొలగించడానికి రెండు కోట్ల నిధులతో ఎత్తైన వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కిష్టారం గ్రామపంచాయతీ గ్రామస్తులు గ్రామంలో ఎవరైనా మరణించిన వ్యక్తి కర్మకాండలు నిర్వహించడానికి ఎంతో అష్ట కష్టాలు పడుతున్న విషయం ఎమ్మెల్యే కోరం తెలుసుకొని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో 3 కోట్ల అభివృద్ధి నిధులతో శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం లో ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తమ నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అభివృద్ధికి సహకరించినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్టర్లు నాణ్యతతో వంతెనను నిర్మించాలని వారు సూచించారు. నాణ్యతలేని బ్రిడ్జిలు ఎట్టి పరిస్థితుల్లో నిర్మించవద్దు. అటువంటి వాటికి కాంగ్రెస్ ప్రభుత్వంలో స్థానం లేదని వారు తెలిపారు. టేకులపల్లి మండలం ప్రజలకు ఎమ్మెల్యే కోరం కనకయ్య అండగా వున్నాడుఅని వారు అన్నారు. అభివృద్ధి పనుల్లో ఏ పనికైనా నేను ముందు ఉంటానని వారు తెలిపారు. ప్రజల అవసరాల మేరకు చేయవలసిన రోడ్ల నిర్మాణ పనులకు ప్రతిపాదనలు అందించాలని మంత్రి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ,ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, ఆర్డీఓ మధు , తాసిల్దార్ వీరభద్రం, ఎంపీడీవో మల్లీశ్వరి, డీఎస్పీ చంద్రభాను, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, సీఐ బత్తుల సత్యనారాయణ, టేకులపల్లి ఎస్సై ఆలకుంట రాజేందర్, బోడు ఎస్సై పి. శ్రీకాంత్, ఆళ్లపల్లి ఎస్సై సోమేశ్వరరావు, ఇల్లందు ఎస్ఐ నాగుల మీరా, ఆత్మ కమిటీ చైర్మన్ బోడా మంగీలాల్, పిఏసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్‌రావు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఇది గణేష్, మూడ్ సంజయ్, బండ్ల రజిని,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్యా దేవా నాయక్, దల్ సింగ్ నాయక్, ఇస్లావత్ రెడ్యానాయక్, కంభంపాటి శ్రీనివాస్, దళపతి శ్రీనివాస్, లక్కినేని శ్యాంబాబు , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలలో స్పెషల్ అధికారుల జాడ ఎక్కడ...?

**గ్రామాల్లో కుంటుపడిన పారిశుద్ధ్యం**

**ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీర బావ్ సింగ్**



**ఇల్లందు ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్) –** గ్రామ పంచాయతీల పదవీకాలం ముగిసిన సందర్భంగా ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. అయితే ఇల్లందు మండలంలో మాత్రం ప్రత్యేక అధికారి ఎక్కడుంటాడో తెలియడం లేదని ప్రజలు అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలు జరపకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. గ్రామపంచాయతీలలో సర్పంచుల పదవీకాలం ముగిసి కూడా దాదాపు సంవత్సరకాలం దగ్గరకు వస్తున్న కూడా ప్రజాక్షేత్రంలో వ్యతిరేకతను మూటగట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికలకు వెళ్లే ధైర్యం చేయలేక పోతున్నదని ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీర భాహుసింగ్ ఆరోపించారు. గ్రామాలలో సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత స్పెషల్ అధికారుల పాలన అంటూ ప్రజలను మరోసారి మోసం చేస్తూ నేటి వరకు స్పెషల్ అధికారులు కనిపించకుండా కనీసం వారి వారి గ్రామాలలో ఆయా గ్రామానికి ఎవరు స్పెషల్ అధికార అనే విషయం కూడా తెలియకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనను అస్తవ్యస్తంగా నిర్వహిస్తుందని భావ్ సింగ్ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పెషల్ అధికారుల పరిపాలన అంటూ కాలం గడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పారిశుధ్య సమస్యను గాలికి వదిలేసి, ఆరు గ్యారెంటీ ల విషయంలో ప్రజలను ఎలా మభ్యపెట్టిందో సర్పంచ్ల పదవీకాలం ముగిసిన తర్వాత స్పెషల్ అధికారుల పరిపాలన అంటూ ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ఉండటం వల్ల గ్రామపంచాయతీలలో ఎక్కడికి అక్కడ సమస్యలు పేరుకుపోయి బ్లీచింగ్, మురుగునీరు విద్యుత్ దీపాల సమస్యలతో గ్రామపంచాయతీలు అస్తవ్యస్తంగా మారాయని ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు దోమల బెడద ఎక్కువ ఉండడంవల్ల ప్రజల అనారోగ్య బారిన పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా పాలన అంటే ఇదేనా అని ప్రశ్నిస్తూ ప్రజలపై ప్రజారోగ్యంపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఇదేనా అని అన్నారు. ఆనాడు కేసీఆర్ పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, ప్రజా పాలన అని మార్పుతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ప్రజలను అనేక రకాలుగా ఇబ్బంది పెడుతూ చోద్యం చూస్తూ ఉందని ఇదే వైఖరి కొనసాగితే ప్రజాక్షేత్రంలో ప్రజల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.

# అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు.. ప్రయాణికులకు తప్పిన పెను ప్రమాదం..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** అశ్వరావుపేట నుండి సత్తుపల్లి వెళ్లే మార్గ మధ్యలో మందలపల్లి సమీపంలో ఉన్న కొత్త చెరువు వద్ద సత్తుపల్లి వెళుతున్న ఆర్టీసీ బస్సు ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న తోటలోకి దూసుకుపోయింది. డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో బస్సులో ఉన్న ప్రయాణికులకు పెను ప్రమాదం తప్పింది. బస్సు అదుపు తప్పడంతో ప్రయాణికులు ఒక్కసారిగా పెద్దగా కేకలు వేస్తూ బస్సులోని ఎమర్జెన్సీ డోర్ దగ్గర నుండి బయటకు వచ్చారు. బస్సు అదుపు తప్పిన వెంటనే డ్రైవర్ అప్రమత్తం అవ్వడంతో చాకచక్యంగా బస్సులో ఉన్న ప్రయాణికులకు ఎ టువంటి ప్రమాదం జరగకుండా కాపాడటం పట్ల ప్రయాణికులు డ్రైవర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఫారెస్ట్ స్థలాన్ని మున్సిపాలిటీకి అప్పగించాలి

**పలు సమస్యలపై మంత్రి పొంగిలేటికి మెమొరాండం అందజేసిన మడత**

**మంత్రి సానుకూల స్పందన**



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) –** ఇల్లందు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల నిమిత్తం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం ఇల్లందులో విస్తృతంగా పర్యటించారు. ఈ మేరకు కోయగూడెంలోని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య నివాసంలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో మంత్రి పొంగులేటితో కలిసి ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రికి జ్ఞాపిక అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఇల్లందు పట్టణానికి అవసరమైనటువంటి జీఓ నెంబర్ 24, మున్సిపాలిటీకి క్రీడాప్రాంగణం, దసరా ఉత్సవాల కొరకై ఫారెస్ట్ గ్రౌండ్ అప్పగించుట అనుమతి కొరకు, ఓపెన్ కాస్ట్ మైనింగ్ స్థలం ఇల్లందు మున్సిపాలిటీకి కేటాయించాలని కోరుతూ మంత్రి పొంగులేటికి సమస్యలతో కూడిన మెమొరాండాన్ని జననేత మడత వెంకట్ గౌడ్ అందజేశారు. వినతిపత్రాన్ని తీసుకున్న మంత్రి వెంటనే స్పందించి సమస్యలు పరిష్కారం చేయాలని కలెక్టర్ కి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మంత్రి ఆదేశాలతో త్వరలోనే ఇల్లందు పట్టణ వాసుల కోరిక మడత చొరవతో నెరవేరనుంది. ఇల్లందు పట్టణ ప్రజల తరపున మంత్రికి పలుదఫాలుగా వినతిపత్రాలు అందజేస్తూ పైన పేర్కొన్న సమస్యలపై నిరంతరం పోరాడుతూ పట్టణ వాసులకు లబ్ది చేకూర్చేలా నిరంతరం కృషిచేస్తున్న జననేత మడత వెంకట్ గౌడ్ ను పట్టణ ప్రజలు, పురప్రముఖులు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏక్తా హౌస్ టీం సభ్యులు, మడత అనుచరులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో పార్కల గండి ఏహెచ్ఎస్‌లో ఇన్స్పైర్ ఇగ్ నైట్ కార్యక్రమం





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** నియోజకవర్గంలోని ఆశ్రమ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థిని విద్యార్థుల కోసం స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ ప్రత్యేక చొరవతో ఇన్స్పైర్ ఇగ్ నైట్ ఫౌండేషన్ ద్వారా పిల్లలకు విద్యతోపాటు సామాజిక స్పృహ కలిగించే దిశలో నిర్వహించే కార్యక్రమం మండల పరిధిలోని పార్కల గండి ఏహెచ్ఎస్ పాఠశాలలో సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఏటీడీవో చంద్రమోహన్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు మేధస్సును పెంచే దిశలో ఏర్పాటుచేసిన ఇన్స్పైర్ ఇగ్ నైట్ కార్యక్రమాన్ని విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. విద్యార్థులు అన్ని రంగాలలో సామర్థ్యాన్ని పెంచుకునే మెలుకులను నేర్పించే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కల్పన చౌదరి పుట్టినరోజు వేడుకలు







**కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు సామూహిక సీమంతాలు**

**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) –** సమాజ సేవలు తనకంటూ ఒక ప్రాముఖ్యతను సంపాదించుకున్న మృదుస్వభావి మనసున్న మహారాణి, అన్ని వర్గాల ప్రజలకు ఆపద అంటే నేనున్నానంటూ వెన్నంటూ ఉన్న మహోన్నతమైన వ్యక్తి పుట్టినరోజును పురస్కరించుకొని సోమవారం భద్రాద్రి జిల్లా పాల్వంచ మండలం పరిధి రైతు వేదిక బంజారాలో కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్పనా చౌదరి పుట్టినరోజును పురస్కరించుకొని 20 మంది గర్భిణీ మహిళలకు శ్రీమంతాలు చేపట్టడం ఎంతో గర్వించదగినదని ఐసిడిఎస్ పాల్వంచ ప్రాజెక్టు సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న కొనియాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజ సేవలో సొంత లాభము కొంత మానుకొని పొరుగువారికి చేయూతను అందించాలని దృఢ సంకల్పంతో కల్పన చౌదరి అందిస్తున్న సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని ఆకాంక్షించారు. ఎవరికి కష్టం వచ్చినా ఆపదలో అక్కగా ఆత్మీయురాలుగా తన వంతు సమాజ బాధ్యతను నెరవర్తిస్తున్న కల్పనా చౌదరి నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని అష్ట ఐశ్వర్యాలతో భగవంతుని ఆశీస్సులతో కలకాలం సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉల్వనూరు సెక్టార్ సూపర్వైజర్ మాధవి, పంచాయతీ కార్యదర్శి అనిల్, అంగన్వాడి టీచర్లు, కొల్లి ఫౌండేషన్ వాలంటీర్స్ హరిబాబు, కవిత, సంధ్య వివిధ గ్రామాలైన మందరికలపాడు, చిరుతన్నాడు, పెద్ద కలశ, రాళ్లవాగు, బంజారా, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**వృద్ధాశ్రమంలో పండ్లు వితరణ చేసిన గౌడ సంఘం నాయకులు**





**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్) –** అశ్వారావుపేటలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ బి.నాగరాజు, సిబ్బంది సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు నిర్వహించారు. అదేవిధంగా గౌడ్ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గౌడ బజార్ లోని ముత్యాలమ్మ గుడి ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూడలిలో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి అశ్వారావుపేట గౌడ్ సంఘం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్మిక సంఘం నాయకులు ఆరేపల్లి వెంకటేష్ గౌడ్ (గోవింద్) మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నేటితరానికి ఆదర్శనీయుడని, గౌడ జాతి ముద్దుబిడ్డ, బడుగు, బలహీన వర్గాల పోరాటయోధుడని కొనియాడారు. అనంతరం స్థానిక వృద్ధాశ్రమంలో వృద్ధులకు పళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైనం రామకృష్ణ, తాళం సూరిబాబు, నాయుడు శ్రీను, మోరల దుర్గారావు, ఆరేపల్లి ముసలయ్య, ఏ.గోవిందరాజు, వి.భగవన్నారాయణ, బి.నాగరాజు, ఏ.జగదీష్, వి.శ్రీనివాస్, వి.సుబ్రహ్మణ్యం. బి.ఆంజనేయులు, పి.దుర్గారావు, శివ, వెంకట సత్యనారాయణ( గణపతి) తదితరులు పాల్గొన్నారు.

## లేళ్ల గోపాల్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే రాందాస్, జిల్లా నాయకులు వెంకటరెడ్డి



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) -** జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల గోపాలరెడ్డిని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్,ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి పరామర్శించారు. గోపాల్ రెడ్డి తన రెండు కాళ్లకు శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు. సమాచారం తెలిసి జూలూరుపాడులో పర్యటనను ముగించుకున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తిరుగు ప్రయాణంలో నరసాపురంలోని గోపాల్ రెడ్డి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు,జూలూరుపాడు మండల అధ్యక్షులు మాలోత్ మంగిలాల్ నాయక్,వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు,ధరావత్ రాంబాబు, నున్న రంగారావు, బాదావత్ హరీష్, మాలోత్ నగేష్,చలమల నరసింహారావు, లేళ్ల ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు ఏరియాలో ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ పర్యటన



**ఇల్లందుటౌన్, సూర్య(మేజర్ న్యూస్)-** ఇల్లందు ఏరియాలో సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్, ప్లానింగ్) కే.వెంకటేశ్వర్లు, ఎస్టేట్ జీఎం రాధాకృష్ణలు సోమవారం పర్యటించారు. ఇల్లందు ఏరియాలోని జియం కార్యాలయం, జెకె-5 ఓసిలలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వారు జెకె-5 ఓసిను సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను జీఎం వి.కృష్ణయ్యని అడిగి తెలుసుకున్నారు. నూతన జేకే కోల్ మైన్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుకు సంబంధించిన రికార్డ్సను పరిశీలించి రివ్యూ చేపట్టారు.నూతన ఓసికి సంబంధించిన పనులను త్వరగా పూర్తిచేసి బొగ్గురవాణా జరిగేటట్లు చూడాలని ఏరియా జీఎం కృష్ణయ్యకి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జియం రామస్వామి, జేకే ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎ.కృష్ణ మోహన్రావు, ఏరియా ఇంజనీర్ నరసింహరాజు, ఏజియం ఐఈడి గిరిధర్రావు, డీజిఎం పర్సనల్ అజ్మీర తుకారాం, డీజిఎం సివిల్ రవికుమార్, డీజీఎం యఫ్, ఎ మధుబాబు, జేకే5 మేనేజర్ పులిపుర్ణచందర్, ఇతర ఉన్నతాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ మైనార్టీ కార్యదర్శిగా అహ్మద్ ఇబ్రహీం



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) -** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శిగా ఇల్లందు కు చెందిన మహమ్మద్ ఇబ్రహీం ను నియమించారు. ఈ మేరకు డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్య ఆదేశాల మేరకు డీసీసీ మైనార్టీ అధ్యక్షుడు మహ్మద్ ఖాన్ అధికారికంగా ప్రకటించి నియామక పత్రాన్ని ఆదివారం పొదెం వీరయ్య క్యాంపు కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఇబ్రహీం మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ అవకాశాన్ని కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం శ్రమించే వారికి ఎప్పుడూ పార్టీ సందర్భాన్ని బట్టి సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. మైనార్టీ వర్గాల ప్రజల అభివృద్ధికి చిత్తశుద్దితో పనిచేస్తానని చెప్పారు. జిల్లా పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య , ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సీఎం రేవంత్రెడ్డి , డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల ఎ నాగేశ్వరరావు , పొంగులేటి శ్రీనివాసరెడ్డి , ఎంపీ బలరాం నాయక్ , జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ , కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ముఖ్యమంత్రి పర్యటనతోమండల సమస్యలు పరిష్కరించాలి

### సీతారామ ప్రాజెక్టు కాలువలు చెరువులకు అనుసంధానం చేయాలి : సిపిఎం డిమాండ్



**చంద్రుగొండ,సూర్య(మేజర్న్యూస్) -** ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా మండలంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, సీతారామ ప్రాజెక్టు కాలువలు చెరువులకు అనుసంధానం చేసి గోదావరి జలాలు రైతులకు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం సిపిఎం కార్యాలయంలో వెంకటాచారి అధ్యక్షతన మండల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది, ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రుగొండ మండలం సమస్యల నిలయంగా ఉందని అన్నారు, సీతారామ ప్రాజెక్టు కాలువలు చెరువులకు అనుసంధానం చేసి మండల రైతాంగానికి గోదావరి జలాలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు,గ్రామాల్లో విద్యా, వైద్యం ప్రజలకు అందుబాటులో లేదన్నారు, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు, ముప్పై పడకల ఆసుపత్రి మంజూరు చేయాలని కోరారు, ఇందిరమ్మ ఇండ్లు పేదలందరికీ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా మంజూరు చేయాలని కోరారు,గ్రామ పంచాయతీలకు నిధులు లేకపోవడం వల్ల గ్రామాల్లో పారిశుధ్యం పడకేసిందని, వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు,పై సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు,ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ పెద్దిన్ని వేణు,మండల కమిటీ సభ్యులు రాయి రాజా, మోహన్ రావు, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, షేక్ నాగుల మీరా, శాఖ కార్యదర్శి చల్లపల్లి రాజా, తూర్పాక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలు ఏర్పాటు కొరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలి

### నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### ఎస్ ఐ సాయి కిషోర్ రెడ్డి



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) -** గణేష్ మండపాలు ఏర్పాటు చేసుకునే కమిటీ సభ్యులు మండపాలు కొరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని స్థానిక ఎస్ ఐ బి.సాయి కిషోర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గణేష్ మండపాల ఉత్సవ కమిటీ సభ్యులు తప్పకుండా పోలీసు వారి నియమ నిబంధనలు పాటించాలని నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ క్రమంలోనే గణేష్ మండపాల పూర్తి బాధ్యత నిర్వాహకులే చూసుకోవాలని ప్రతి మండపం దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్దేశించిన సమయానికే నిమజ్జనం పూర్తి చేయాలని అన్నారు. అంతేకాకుండా గణేష్ మండపాలు ఎమర్జెన్సీ వాహనాలకు రవాణా సౌకర్యానికి ఇబ్బందులు లేకుండా ఉండేలా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మండపం ఏర్పాటు చేసే స్థలం అనుమతి సంబంధిత అధికారులు దగ్గర తీసుకోవాలని కోరారు. గణేష్ కమిటీకి సంబంధించిన సభ్యుల పేర్లు ఫోన్ నెంబర్లు మండపాలు వద్ద లిస్టును ఏర్పాటు చేయాలని అన్నారు.సుప్రీంకోర్టు ఆదేశానుసారం మండపాలు వద్ద రాత్రి 10 గంటల వరకే మైకులను వాడాలని తెలిపారు. డీజే లు పెడితే చర్యలు తప్పవని అన్నారు. మండపం వద్ద 24 గంటలు వాలంటరీ ఉండే విధంగా చూసుకోవాలన్నారు. భక్తుల రద్దీలను దృష్టిలో ఉంచుకొని వాలంటరీని ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించకుండా ముందు జాగ్రత్త చర్యగా మండపాల దగ్గర నీటిని ఇసుకను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మండపాల వద్ద మద్యం సేవించడం పేకాట ఆడటం అర్ధనగ్న నృత్యాలను చేయడం కించపరిచే విధంగా ప్రసంగాలు చేయటం పాటలు పాడటం లాంటి కార్యక్రమాలను పూర్తిగా నిషేధించబడ్డాయన్నారు. అనుమానస్పదమైన వ్యక్తుల దగ్గర సంచులు,ప్లాస్టిక్ బ్యాగులు, వస్తువులు కనిపించినట్లయితే 100కు డయల్ చేయాలన్నారు. సామాజిక మధ్యమాలలో వచ్చే ఎలాంటి వాదంతులు నమ్మవద్దని ఎటువంటి సందేహాలు ఉన్న పోలీసు వారిని సంప్రదించాలని ఆయన కోరారు.

## చిరస్మరణీయుడు.. సర్దార్ సర్వాయి పాపన్న



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలను పురస్కరించుకుని సోమవారం మండల పరిధిలోని మర్కోడు బొడ్రాయి సెంటర్లో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. గౌడ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి వెంకన్న, గౌడ కులస్తులు సర్వాయ్ పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదనంతరం వారు మాట్లాడుతూ పీడితులు, బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు, గొప్ప సామాజిక బహుజన విప్లకారుడు, కుల, మత, జాతి వర్గ విభేదాలు లేని సమాజం కోసం దాదాపు 350 ఏళ్ల కిందనే కృషి చేసిన బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఆనాటి మొగలాయిల అరాచక పాలనను వారి ఆగడాలను వ్యతిరేకిస్తూ సర్వాయి పాపన్న గెరిల్లా దళాలను ఏర్పాటు చేసుకొని 12 వేలమందికి యుద్ధ విద్యలు నేర్పి బహుజన రాజ్యాన్ని స్థాపించారన్నారు.తొలితరం బహుజన వీరుడిగా ఆయన కీర్తి నేటికీ బహుజనులు స్మరిస్తూనే ఉన్నారని అన్నారు.బహుజనుల హక్కుల సాధనకు పాపన్న జీవితాన్ని ఆదర్శం గా తీసుకోవాలన్నారు. నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నో యేళ్ళుగా కళ్ళు గీత మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న గౌడ కులస్తులు అనచివేతకు గురౌతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గౌడకులస్తులకు ప్రభుత్వం లైసెన్సులు ఇచ్చి ఆదుకోవాలని ఐదు ఎకరాలలో తాటి ఈత వనాలను మంజూరు చేయాలని అర్హులైన గౌడ కులస్తులకు పెన్షన్ మంజూరు చేసి గౌడ కులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు తాళ్లపల్లి రామ్మూర్తి, గణపతి, తాళ్లపల్లి రమేష్ బత్తిని శ్రీను, రణం మల్లికార్జున్, తాళ్లపల్లి రవి, సదయ్య,తాళ్లపల్లి ఎల్లగౌడ్, రాంబాబు, లక్ష్మణ్, చామకూరి నరేష్, శ్రావణ్,శేఖర్, జనగం సాయి,సందీప్, వేణు, అజయ్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ జయంతి

**కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్) -** మండలంలోని కరకగూడెం గ్రామంలో గౌడ సంఘము ఆధ్వర్యంలో సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం గౌడ సంఘ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు..

**-జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వాహనాల తనిఖీలు..**
**-అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరణ..**
**-మద్యం మత్తులో పట్టుబడిన వారిపై కేసులు నమోదు..**



**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఇటీవల రాత్రివేళలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ ఆదేశాల మేరకు అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాద్ రావు పర్యవేక్షణలో ఆదివారం రాత్రి పోలీసులు ఎక్కడికక్కడ మోహరించి డ్రంకన్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరించారు. మద్యం సేవించి పట్టుబడిన వాహనదారులపై కేసులు నమోదు చేశారు. వారికీ న్యాయస్థానంలో జైలు శిక్ష, జరిమానాలు పడేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. అదేవిధంగా జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్లలో బ్యారికేడింగ్, ప్రమాద సంకేత సూచిక బోర్డులు, స్టాపర్స్, సిగల్ లైట్స్, బ్లింకింగ్ లైట్స్ ఏర్పాటు చేసి ప్రమాద నివారణ చర్యలను చేపట్టారు. జాతీయ రహదారులపై నియంత్రణ లేని నిర్లక్ష్యమైన రాష్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించకపోవడం, మద్యం మత్తులో డ్రైవ్, త్రిబుల్ రైడింగ్ చేయడం ద్వారానే ద్విచక్ర వాహనదారులు ఎక్కువ సంఖ్యలో ప్రమాదానికి గురై మరణిస్తున్నారని నివేదికలు చెపుతున్న నేపథ్యంలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి రోజు ఖచ్చితంగా డ్రంకెన్ &డ్రైవ్ తనిఖీలు, హెల్మెట్లు ధరించని వాహనదారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, తద్వారా ప్రమాదల సంఖ్య తగ్గించవచ్చని పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశించారు. ముఖ్యంగా మద్యం మత్తులో రోడ్లపైకి వస్తున్న కొందరు వాహనదారులు, ఇతరుల ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని, ఈ క్రమంలోనే ఇలాంటి వారిపై పోలీసులు స్పెషల్ ఫోకస్? పెట్టాలని ఆదేశించారు. ఎక్కడైనా వాహనం బ్రేక్డౌన్ అయిన అప్పుడు పక్కన రాళ్ళు చెట్లకొమ్మలు పెడుతున్నారని, రాత్రి సమయాలలో అవి కనపడక ఆగి ఉన్న వాహనాలను ఢీకోట్టడం జరుగుతోందని, దానివల్ల కూడా ప్రమాదాల తీవ్రత పెరుగుతోంది అన్నారు.. ఈ ఏడాది జనవరి నుండి ఆగస్టు 17వ తేదీ వరకు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 10,141 మంది వాహనదారులు పట్టుబడ్డారు. వారిపై పోలీసులు వివిధ కోర్టుల్లో ఛార్జ్‌షీట్లు దాఖలు చేశారు. ఈ ఏడాది ఏడు నెలలలో టూ, త్రీ వీలర్స్, 4 వీలర్స్, ట్రాక్టర్లు, టెంపోలు, టిప్పర్లు, బస్సు, లారీలు తదితర 607 రోడ్డు ప్రమాదాలు సంభవించగా, 225మంది మృతిచెందగా, 526 మంది గాయపడ్డారని వివరించారు. ఇందులో 150 ద్విచక్ర వాహన ప్రమాదల్లో 69మంది మృతి చెందారు.



# చేప పిల్లల ఉత్పత్తి ప్రక్రియ ప్రారంభం



**వైరా సూర్య మేజర్ న్యూస్: –** వాతావరణం అనుకూలిం చడంతో సోమవారం చేప పిల్లల ఉత్పత్తి ప్రక్రియను మత్స్యశాఖ అధికారులు ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ శాఖ కు నిర్దేశించిన చిచ్చురు చేప పిల్లలు 50 లక్షలు, సురక్ష పిల్లలు 14 లక్షలు లక్ష్యాన్ని చేరుకునే దిశగా వైరాలోని ఆ శాఖ విత్తన క్షేత్రంలో చేప పిల్లల ఉత్పత్తి ప్రక్రియను అధికారులు ప్రారంభించారు.

# వరకాకు దక్కిన అరుదైన గౌరవం



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఆగస్టు 18 :** స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధిగా ఖమ్మం ఎన్టీఆర్ జిల్లాల్లో సేవలు అందిస్తున్న వరకా రామారావు ఫౌండేషన్ వారు నిర్వహించే కార్యక్ర మాలను పారదర్శకంగా పని చేస్తున్నందుకు ఫౌండేషన్ 5 గురు సభ్యులు కలిగిన బోర్డు లో ఒక సభ్యునిగా సోమవారం ఎంపిక చేయుటం జరిగింది అతి తక్కువ సమయంలోనే దాదాపు 40 మంది విద్యార్థుల ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం అందించటం, ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్నం 60 రోజులు భోజనాలు ఎంపీపీ ఎస్ కల్లూరు పాఠశాలలో విద్యార్థులకు షూస్, టై, బెల్ట్, ఆర్ వో వాటర్ ప్లాంట్ ఎంపీపీ ఎస్ అంబేద్కర్ నగర్ పాఠశాలలో మధ్యాహ్న భోజన ప్లేట్ల పంపిణీ బొమ్మల చార్టులు, జడ్పీ పి ఎస్ బాలికల పాఠశాల లో పరీక్ష ప్యాడ్స్ గైడ్స్, త్రాగునీటి డబ్బాలు ఒంటరి మహిళా వృద్ధులకు, నిత్యావసర సరుకులు,19 గ్రామాలలో దుప్పట్లు పంపిణీ, మొదలగు సంఘ సేవా కార్యక్రమాలు నిర్వహించడం వలన ఫౌండేషన్ వారు అతనిలో ప్రత్యేకంగా సేవా గుణాన్ని గుర్తించి, ఒక బాధ్యత కలిగిన పదవి ఇవ్వటంతో ఖమ్మం ఎన్టీఆర్ జిల్లా స్ఫూర్తి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు వరకా ఎంపిక పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు ఇటువంటి బాధ్యత కలిగిన బోర్డు సభ్యునిగా అనేక సేవా కార్యక్రమాలు చేయాలని, ఉన్నతమైన పదవులు ఇంకా ఎన్నో పొందాలని ఫౌండేషన్ కుటుంబ సభ్యులు కోరుకుంటున్నాము. కార్యక్రమాన్ని ఉద్దేశించి వరకా రామారావు మాట్లాడుతూ నేను ఈ స్థాయికి వెళ్ళటానికి ముఖ్యంగా వాలంటీర్లు, స్ఫూర్తి ఫ్యామిలీ మెంబర్స్ కృషి చాలా ఉందని రామారావు సంతోషం వ్యక్తం చేశారు. మీ అందరి దీవెనలు ఉంటే ఇంకా మరెన్నో కార్యక్రమాలు చేస్తానని తెలియచేస్తూ ఆయన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**-బహుజన రాజ్యాన్ని స్థాపించిన గొప్ప పోరాట యోధుడు- అమర గాని వెంకన్న**



**ఖమ్మం బ్యూరో సూర్య:** మూడు వందల ఏండ్ల క్రితం.. వెనుకబడిన వర్గాల పక్షాన పోరాడిన గొప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని. రాష్ట్ర గౌడ్ సంఘ నాయకులు వెంకన్న కొనియాడారు. ఖమ్మం నగరంలోని లకారం ట్యాంక్ బండపై నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 372వ జయంతి వేడుకల్లో పాల్గొని పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సర్వాయి పాపన్న మొఘల్ చక్రవర్తుల అరాచక పాలనను ఎదురించి నిలిచిన ధీరుడని వివరి ంచారు. భూస్వాములు, పెత్తందారులను ఎదురించి.. బడుగు బలహీనవర్గాలకు అండగా నిలిచారని కీర్తించారు.

# ఇందిరమ్మ రాజ్యం తుమ్మల తోనే సాధ్యం.....



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

50 వ డివిజన్లో మంజూరైన ఇండ్ల లబ్ధిదారులు నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న 50వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ ఈ సందర్భంగా రాపర్తి శరత్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం నగరంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదోడి సొంతింటి కల సాకారం చేయుటకు ఇండ్ల నిర్మాణాన్ని ఒక ఉద్యమం లాగా చేపట్టారని అన్నారు. తుమ్మల అనాడు ఎన్నికలలో ఇచ్చిన హామీనీ తుచ తప్పకుండా నెరవేరుస్తున్నారని, ఇల్లు లేని ప్రతి కుటుంబానికి ఇండ్లు అందజేయడమే పరమావధిగా పెట్టుకుని అత్యంత పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారని అన్నారు. అర్హత గల ప్రతి కుటుంబానికి ఇల్లు అందజేయడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటు

**– అధ్యక్ష, కార్యదర్శులుగా తోట కిరణ్, జమ్ముల రాజేష్ రెడ్డి, – అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** సత్తుపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం సోమవారం ఏర్పాటైంది. స్థానిక చెర్రీస్ రెస్టారెంట్ మినీ ఫంక్షన్ హాలులో తాజా మాజీ అధ్యక్షుడు మాదిరాజు సుధాకర్ ఆధ్వర్యంలో పూర్వపు అధ్యక్షులు భీమిశెట్టి రఘు రామారావు (రాము), మొహమ్మద్ పైజుద్దీన్ (పైజు), చీనేని బాలకృష్ణ (బాలు), రామిశెట్టి లక్ష్మణరావు సమక్షంలో ఈ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. కొత్త కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా యనమాల విజయ్, చీపి గంగాధర్, కోశాధికారిగా కాకర్ల జగన్, కొవ్వూరి సాంబశివరావు, సహాయ కార్యదర్శిగా నల్లటి మోహన్, బండి వేలాద్రి, ప్రచార కార్యదర్శిగా కొత్తపల్లి సుధాకర్ గౌరవ సలహాదారులుగా తడికమళ్ల దేవదానం, నరుకుళ్ల రాము, బల్లెం చిరంజీవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షులుగా సుధాకర్, రాము, పైజు, బాలు, లక్ష్మణరావు వ్యవహరించనున్నారు. సత్తుపల్లి ప్రెస్ క్లబ్ కు అధ్యక్షుడిగా ఎన్నికైన తోట కిరణ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. పూర్వపు అధ్యక్షుల సలహాలు, సూచనలు తీసుకుంటూ జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడతానన్నారు. ఈ సమావేశంలో కొర్ర బాలాజీ జీడిమల్ల శ్రీనివాస్ బండారు ఉమా, గోదా విష్ణు బాజీ, మీరా ఓబిలిశెట్టి రామారావు పాల్గొన్నారు. సత్తుపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని పలు రాజకీయ పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖులు, అభినందనలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి సహకరిస్తాం – సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ జర్నలిస్టుల సంక్షేమానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. కొత్తగా ఎన్నికైన సత్తుపల్లి ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజలరాణి, నాయకులు, గాదె చెన్నకేశవరావు దొడ్డా శ్రీనివాసరావు, మొహమ్మద్ కమల్ పాషా పాల్గొన్నారు.

# సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు నిర్ణీత నమూనాలో సమర్పించాలి...

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**
**-ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుపై సమీక్షించిన అదనపు కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు నిర్ణీత నమూనాలో సమర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుపై అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల పై విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, మన జిల్లాలో ప్రతి ప్రభుత్వ కార్యాలయ భవనాలపై, వీలున్న ప్రదేశాల్లో సోలార్ ప్యానెల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన విద్యుత్ బిల్లుల వివరాలు, రూఫ్ టాప్ ఏరియా, బిల్డింగ్ ఏజ్, యూ.ఎస్.సి. నెంబర్, క్యాటగిరి (ఎల్.టి/హెచ్.టి) వంటి వివరాలను నిర్ణీత ప్రొఫార్మాలో సమర్పించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఖమ్మం జిల్లాలో 4 వేల 700 కు పైగా ప్రభుత్వ కనెక్షన్ లు ఉన్నాయని, 30 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి అవకాశాలు ఉన్నట్లు విద్యుత్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారని అన్నారు. ప్రతి అధికారి తమ కార్యాలయ భవనం, రూఫ్ టాప్, జి.పి.ఎస్. కో ఆర్డినేట్స్, ఎలక్ట్రికల్ ప్యానెల్ వంటి అంశాల ఫోటోలు సమర్పించాలని అన్నారు.విద్యా శాఖ పరిధిలోని విద్యా సంస్థలు, సంక్షేమ శాఖ పరిధిలోని హాస్టల్స్, పర్యాటక శాఖ రిసార్ట్స్, అటవీ శాఖ కార్యాలయాలు, దేవాదాయ శాఖ పరిధిలో, పంచాయతీ రాజ్, కార్పోరేషన్ మొదలైన వివిధ శాఖల అధికారులు సోలార్ విద్యుత్ ప్యానల్ ఏర్పాటు వివరాలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి...

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొని, సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనం గా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పోరాట యోధుడు పాపన్న గౌడ్ జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకుంటున్నామన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని, వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. సమానత్వం, స్వాభిమానం కోసం 400 సంవత్సరాల క్రితమే గొంతెత్తిన మహనీయుడన్నారు. సర్వాయి పాపన్న కనబర్చిన పోరాటం, తెగువ ఎంతో ప్రశంసనీయమైనదని కొనియాడారు. అసమానత, వివక్షపై ధిక్కార స్వరం వినిపించి, హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారన్నారు. వివక్షకు గురియైన వర్గాలను ఐకమత్యం చేసి ముందుకు సాగారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. సంక్షేమ హాస్టళ్లలో ఉచిత విద్యాబోధన, వసతితో పాటు, స్కాలర్ షిప్ లు అందజేస్తున్నామన్నారు. కుల వివక్ష లేకుండా, సమానావకాశాలు గల సమాజ స్థాపన కోసం సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో ముందుకెళ్లాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్ గౌడ్, బీసీ కుల సంఘ నాయకులు కత్తి నెహ్రూ గౌడ్, బీసీ సంఘాల నాయకులు బొమ్మా రాజేశ్వర రావు, జి శంకర్ రావు, ఎన్. స్వరూప, ఎం. లింగయ్య, ఎన్. సురేష్, ఎ. కృష్ణ, డి. ఉపేందర్, జి. వెంకన్న, జి.ఎస్. వాసు, వెంకటప్పయ్య, జి. గోపగాని శంకర్ రావు, ఎం. మహేష్, తాటి వెంకటేశ్వర రావు, యడవల్లి సైదులు గౌడ్, అంబాల వెంకటేశ్వర్లు గౌడ్, అంబాల వెంకట నారాయణ గౌడ్, మేకల శ్రీనివాసరావు, బండి నాగేశ్వరరావు, పొదకంటి రాంబాబు, షేక్ షకీన, బలగం శ్రీనివాసరావు, మొక్క శేఖర్ గౌడ్, పెరుగు వెంకన్న, కొండెం కరుణాకర్ గౌడ్, , బీసీ కుల సంఘ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్ చార్జర్ పేలి విద్యుత్ ప్రమాదం

**-రూ 10.లక్షల మేరకు ఆస్తి నష్టం**
**-సకాలంలో స్పందించి మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది,**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్**
సెల్ ఫోన్ చార్జర్ పేలి విద్యుత్ ప్రమాదం సంభవించిన సంఘటన సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. కుటుంబ యజమాని తెలిపిన వివరాల ప్రకారం. సత్తుపల్లి మున్సిపాలిటీ లో మెయిన్ రోడ్ నందు గల ఎస్బిఐ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ పక్కన ఉన్న మామిళ్ళ పల్లి కృష్ణయ్య కాంప్లెక్స్ లో నివాసముంటున్న ఎండి అస్లాం గృహంలో సెల్ ఫోన్ చార్జర్ చార్జింగ్ పెట్టి వదిలేయడంతో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయ్యి మంటలు వ్యాపించి ఎగిసిపడుతున్న తరుణంలో చుట్టుపక్కల వారు గమనించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించి అక్కడకు చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అప్పటికే ఇంట్లో ఉన్న ఎలక్ట్రానిక్ వస్తువులు ఫ్రిజ్, టీవీ, ఏసి, బీరువాలో బంగారం, వెండి, నగదు వస్తువులు, దుస్తులు ఫర్నిచర్, పూర్తిగా దగ్ధం కావడంతో సుమారు 10. లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లిందని కుటుంబ యజమాని ఎండి అస్లాం. మీడియాకు తెలిపారు.

# హత్య కేసులో జీవిత ఖైదు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
హత్య కేసులో రఘునాథపాలెం మండలం కోటపాడు చెందిన బాలంటూ నాని (22 సం,,) కు జీవిత ఖైదు విధిస్తూ.. II Addl.Dist and Sessions court,గౌరవ న్యాయమూర్తి వెంపటి అపర్ణ గారు తీర్పు వెల్లడించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. మద్యానికి అలవాటు పడిన నిందుతుడు బాలంటూ నాని అదే గ్రామానికి చెందిన తేలూరి రమేష్ అనే వ్యక్తిని డబ్బుల కోసం బెదిరించాడు. ఇవ్వకపోయే సరికిమనస్సులో కక్ష పెంచుకున్నాడు. అదునుకోసం ఎదురుచూసిన నాని హత్య చేసేందుకు 2023 జనవరి 12 న కూరగాయలు కోసే కత్తి తో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన తేలూరి రమేష్ ను చికిత్స నిమిత్తం స్థానికులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ.. మృతి చెందారు. మృతిని సోదరుడు తేలూరి వీరబాబు ఫిర్యాదు మేరకు క్రైమ్ నెం 41/24 , Cr q+ 17/23 , U/S 302 ipc కింద రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాపు పూర్తి చేసి అభియోగ పత్రాన్ని న్యాయంస్థానంలో సమర్పించగా.. వాదోప వాదనలు విన్న న్యాయమూర్తి పై విధంగా తీర్పు చెప్పారు.ప్రాసిక్యూషన్ కు సహకరించిన ఇన్వెస్టిగేషన్ అధికారులు ఇన్స్పెక్టర్ ఎం.శ్రీనివాస్, ఉస్మాన్ షరీఫ్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎ.శంకర్కోర్టు కానిస్టేబుల్ యు. సాంబశివ రావు కోర్టు లైజన్ ఆఫీసర్ కె.శ్రీకాంత్ (ఎస్సై) హెూంగార్డ్ ఆఫీసర్ ఎండీ యూసుఫ్ లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతి వేడుకలు

**- బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో..**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
భారతీయ జనతాపార్టీ సత్తు పల్లి టౌన్ అధ్యక్షులు బానోతు విజయ్ ఆధ్వర్యంలో స్థానిక భారతీయ జనతాపార్టీ సత్తుపల్లి కార్యాలయంలో సోమవారం తెలంగాణ తొలి బహుజన చక్రవర్తి శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహి చడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ల వీరరాజు పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి తెగువ ధైర్యం ఎందరికో ఆదర్శప్రాయమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి టౌన్ ప్రధాన కార్యదర్శి మంద శివ, జిల్లా కౌన్సిల్ సభ్యులు పర్సా రాంబాబు, తోర్లపాటి శివ, బట్టా శివ, సాయిచంద్ర పాల్గొన్నారు.

## వైరాలో ఘనముగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**-ముఖ్యఅతిథిగా మోర్ల ఏడుకొండలు గౌడ సంఘం జాతీయ నాయకులు, -తెలంగాణ రాష్ట్ర మాజీ మార్క్ ఫెడ్ వైస్.చైర్మన్ బొర్రారాజశేఖర్**



**వైరా సూర్య మేజర్ న్యూస్::-**
వైరా పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మాజీ మార్క్ ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ గౌడ్ పాల్గొని. శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు ఘన నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ తెలంగాణ ఆత్మ గౌరవానికి ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ రాజకీయ సామాజిక సమానత్వానికి ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని. కుల మత, వివక్ష లేకుండా అన్ని వర్గాలు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలని ఆ కాలంలోనే పోరాడిన తెలంగాణ బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైరా పట్టణ పరిసర గౌడ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు నివాళులు అర్పించారు.

# ఉద్యోగ సంసిధ్ధత పై ఎస్.బీ.ఐ.టీలో వర్క్ షాప్





**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఇంజనీరింగ్ విద్యార్థులు తృతీయ సంవత్సరం నుండే ఉద్యోగాలకు సంసిద్ధంగా ఉండాలని ఎస్.బీ.ఐ.టీ చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఇంటర్న్షిప్, ప్రిప్లేస్మెంట్ ఆఫర్ లు ఊపందుకున్న తరుణంలో విద్యార్థులు తమను తాము మెరుగు పరచుకోవాలని సూచించారు. కళాశాల ఆవరణలో సోమవారం నిర్వహించిన వర్క్ షాప్ లో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఇటువంటి వర్క్ షాప్స్ ద్వారా విద్యార్థులకు ఉద్యోగ అన్వేషణ మెళకువల పై అవగాహన కలుగుతుందని తెలిపారు.తెలంగాణా అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్(టాస్క్), 1ఎం1బీ ఫౌండేషన్ వారు సంయుక్తంగా నిర్వహించిన వర్క్ షాప్ కు తమ కళాశాల లోని తృతీయ సంవత్సర విద్యార్థులందరికీ అవగాహన కలిగించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాఎజి.ధాత్రి తెలిపారు. ఈ వర్క్ షాప్ ద్వారా రెసుమే బిల్డింగ్, ఏ టీ ఎస్ స్కోర్ ను పెంచే విధానం వంటి కీలక విషయాలతో పాటు విద్యార్థులు వ్యక్తిగత ప్రొఫైల్స్ దృఢపరచడం పై ప్రత్యేకంగా శిక్షణను అందించినట్లు తెలిపారు.ఐ. బీ.ఏం మరియు ఈ.వై. కంపెనీలు స్పాన్సర్స్ గా కలిగిన ఈ వర్క్ షాప్ లో ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్, ఆగ్మెంటేడ్ రియాలిటీ, వర్చువల్ రియాలిటీ వంటి ఆధునిక కోర్సులతో పాటు ఇంటర్న్షిప్, సర్టిఫికేషన్స్ లు కూడా ఉంటాయని కళాశాల ప్రిన్సిపాల్ డాఎజి.రాజ్ కుమార్ తెలిపారు. యునైటెడ్ నేషన్స్ ద్వారా 2014 లో స్థాపించబడి ఒక మిలియన్ యువతకు శిక్షణను అందించడం ద్వారా ఒక బిలియన్ జీవితాలలో మార్పు తీసుకురావాలనే సదుదేశం తో 1ఏం1బీ గా నామకరణం చేశారని, ఈ మిషన్ లో తమ కళాశాల భాగస్వామ్యం కావడం తమకు గర్వకారణం అని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో 1ఏం1బీ ఫౌండేషన్ ట్రైన్స్ తమన్నా శ్వేత, విఠల్ నవ్భోతు, కార్తికేయ ఉయ్యూరు, కళాశాల డైరెక్టర్లు గుండాల ప్రవీణ్ కుమార్, డా ఎఎ ఏ.వి.వి. శివ ప్రసాద్, డాఎఎ రవీంద్ర బాబు, గంధం శ్రీనివాస్, వివిధ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా పోచమ్మ తల్లి విగ్రహా ప్రతిష్ట మహొత్సవం



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** స్థానిక పి.వి.ఎన్ సింగరేణి కాలనీలో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో బ్రహ్మశ్రీ రవికుమార్ ఆధ్వర్యంలో కాళ్లకూరి విరాట్ ఆచార్య బ్రహ్మత్వంలో ప్రతిష్ట మహొత్సవం అత్యంత వైభవోపేతంగా , శాస్త్రముక్తంగా నిర్వహించారు. అంత్యంత సుందరంగా నిర్మించిన ఆలయంలో వేద మంత్రోశ్చరణలతో విగ్రహా ప్రతిష్ట కార్యక్రమాలను అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. సోమవారం ప్రతిష్ట సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాల్లో కమిటీ సభ్యులు కాలనీ కుటుంబ సభ్యులు , సింగరేణి అధికారులు , ప్రజా ప్రతినిధులు , యూనియన్ ప్రతినిధులు పాల్గొని పోచమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు వేదమంత్రాలతో కాలనీలో ఆడపడుచులు , సోదర సోదరీమణులు అందరితో కుంకుమార్చన నిర్వహించారు. పోచమ్మ తల్లి అమ్మవారి విగ్రహ దాత వస్తాదుల రామచందర్ కనక తార దంపతులు పోచమ్మ తల్లి అమ్మవారికి నూతన పట్టు వస్త్రాలు సమర్పించారు. కాలనీలో కుటుంబ సభ్యుల బంధుమిత్రులతో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సింగరేణి అధికారులు , సత్తుపల్లి ప్రజా ప్రతి నిధులు ,యూనియన్ ప్రతినిధులు, ముఖ్యనాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# త్రివేణిలో నేతాజీకి నివాళులు



**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఆజాద్ హింద్ ఫౌ జ్ దళపతి నేతాజీ వర్ధంతి ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో నేతాజీ చిత్రపటానికి పూలమాలవేసి ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ నివాళులర్పించారు.నేతాజీ సుభాష్ చంద్రబోస్ తన జీవితాన్ని దేశ స్వాతంత్రం కోసం తృణప్రాయంగా అర్పించారని స్వతంత్ర భారత సైన్యాన్ని నిర్మించి తద్వారా దేశ స్వాతంత్రాన్ని పొందడం కోసం ప్రయత్నం చేశారని పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యూరియా సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి...

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**-రైతులు ప్రస్తుత అవసరాల మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలి, -యూరియా డైవర్ట్ కాకుండా పటిష్ట చర్యలు, -ఖమ్మం జిల్లాలో యూరియా కొరత లేదు.. రైతులు ఆందోళన చెందవద్దు**

**-యూరియా, ఎరువుల లభ్యతపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి తుమ్మల**





**ఖమ్మం (సూర్య బ్యూరో):** వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచివాలయం నుంచి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణా రావుతో కలిసి సోమవారం యూరియా, ఎరువుల లభ్యతపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, లా అండ్ ఆర్డర్ అడిషనల్ డిసిపి ప్రసాద్ రావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, మే చివరి వారంలో వర్షాలు ప్రారంభం కావడం, జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురవడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, మొక్కజొన్న వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడం జరిగిందని తెలిపారు.మన దగ్గర ఉన్న 2 లక్షల మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్ తో రైతులకు సరఫరా చేస్తున్నట్లు అన్నారు. రాబోయే 15 రోజుల పాటు యూరియా సరఫరాపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలని అన్నారు. ప్రైవేటు డీలర్ల వద్ద ఉన్న యూరియా స్టాక్ సక్రమంగా విక్రయం జరగాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. యూరియా సరఫరా చేసేందుకు చేపట్టిన చర్యలు రైతులకు మీడియా ద్వారా తెలిసేలా చూడాలని అన్నారు.సీఎస్ కే. రామకృష్ణారావు మాట్లాడుతూ గత సంవత్సరంతో పోలిస్తే నేటికి లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులు అదనంగా రైతులకు సరఫరా చేశామని అన్నారు. రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రది ంపులు జరుపుతూ వీలైనంత అధికంగా యూరియా తీసుకొని వచ్చేం దుకు కృషి చేస్తున్నారని అన్నారు. యూరియా, ఇతర ఎరువుల లభ్యత వివరాలను కలెక్టర్ ప్రతిరోజు పర్యవేక్షించా లని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్, ప్రైవేట్ కంపెనీల వద్ద మండల స్థాయి వరకు స్టాక్ ఎంత ఉందో రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని అన్నారు. మండలాల వారీగా సాగు ఎంత అవుతుంది, ఎరువుల లభ్యత బేరీజు వేసుకొని అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ సమర్థవంతంగా, శాస్త్రీయంగా కేటాయింపులు చేయాలని సూచించారు. ప్రతిరోజు జిల్లాలకు ఎరువుల స్టాక్ ఎంత వరకు రాబోతున్నాయి వంటి అంశాలను కలెక్టర్ కు ముందస్తుగా తెలియజేస్తామని అన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా వ్యవసాయం కోసం మాత్రమే వినియోగించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, రైతులు ముందస్తుగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవద్దని, ప్రస్తుత అవసరాల కోసం మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని అన్నారు.వ్యవసాయ అధికారులతో పాటు జిల్లాలో ఇతర ముఖ్యమైన అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి ప్రైవేట్ ఎరువుల డీలర్ల షాపు లను ఆకస్మిక తనిఖీ చేయాలని అన్నారు. జూన్, జూలై నెలల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన బయ్యర్స్, రెగ్యులర్ గా కొనుగోలు చేసే బయ్యర్స్ వివరాలను ట్రాక్ చేయాలని, వీరు ఎక్కడైనా యూరియా డైవర్ట్ చేస్తున్నారా పరిశీలించాలని అన్నారు. జిల్లాలో ఎరువులు, యూరియా లభ్యత, సరఫరాపై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో యూరియా కోసం అనవసరంగా రైతులు లైన్ లో నిలబడకుండా ఎప్పుడు సరఫరా చేస్తామనే అంశం స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. సరిహద్దు జిల్లాలో ఇతర రాష్ట్రాల రైతులకు యూరియా అమ్మకుండా చూడాలని, మన స్టాక్ బ్లాక్ మార్కెట్ కాకుండా బోర్డర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా యూరియా కోసం రైతులు ఇబ్బంది పడరాదని, ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తూ అవసరం ఉన్న మేరకు యూరియా సరఫరాకు వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో యూరియా కొరత లేదని ఈ సందేశం ఫీల్డ్ లెవల్ లో వెళ్ళాలని అన్నారు. మండలాల్లో ఎక్కడైనా కొరత ఉంటే తనకు తెలియజేయాలని వెంటనే ఇతర ప్రాంతాల నుంచి స్టాక్ తెప్పిస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, జిల్లా మార్క్ ఫెడ్ అధికారిణి సునీత, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, అధికారులు, పాల్గొన్నారు.

# గణేష్ మండపాల నిర్వాహకులు నియమ నిబంధనలను పాటించాలి

## -మండపాల ఏర్పాటు కొరకు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి, -జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడ క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)-**



జిల్లాలో గణేష్ మండపాల నిర్వహణకు ఉత్సవ కమిటీ సభ్యులు తెలంగాణ పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ లో ధరఖాస్తు చేసుకోవాలని, ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపాల నిర్వహణ, మండపానికి సంబంధించిన సమాచారం కొరకు మాత్రమేనని, ఈ సమాచారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడ-ానికి పోలీసులకు సులభంగా ఉంటుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని, ఆ తరువాతనే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలను ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వహకులదేనని, ప్రతీ మండపం వద్ద తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలన్నారు. గణేష్ మండపాలు ప్రజా రవాణాకు,ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ నకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని, మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం యజమాని మరియు సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలన్నారు. మండపాల కమిటీ వివరాలు,బాధ్యత వహించే వారి వివరాలు,ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలని, మండపాల్లో మరియు శోభాయాత్ర సమయాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలను ఏర్పాటు చేయరాదని, మండపం వద్ద 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించుకోవాలని, అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా దగ్గరలో ఇసుక మరియు నీటిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. గణేష్ మండపాల వద్ద మద్యంసేవించడం,పేకాట ఆడటం, అసభ్యకరమైన నృత్యాలు, అన్యమ తస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు/పాటలు పూర్తిగా నిషేధమని, మండపం వద్ద పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి, విధిగా పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారని తెలిపారు. అనుమానాస్పదమైన బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు,వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి .సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి వదంతులను నమ్మకూడదని, ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉంటే వెంటనే సంబంధిత పోలీసు అధికారులను లేదా డయల్ 100 నంబర్ను సంప్రదించాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సూచించారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

**గుండాల,సూర్య (మేజర్ న్యూస్) -**



పీడితులు, బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు, గొప్ప సామాజిక బహుజన విప్లవకారుడు సర్వాయి పాపన్న అని గుండాల మండలం నాయకులు అన్నారు. సర్వాయి పాపన్న 375 జయంతి ఉత్సవాలు మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పురవీధుల వెంట ర్యాలీ నిర్వహించి సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల, మత, జాతి వర్గ విభేదాలు లేని సమాజం కోసం దాదాపు 350 ఏండ్ల కిందనే కృషి చేసిన బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని తెలిపారు. ఆధిపత్య అగ్రకుల పాలకులు బహుజనులను అణగద్రొక్కుతున్న 17వ శతాబ్దంలోనే స్వీయ సైన్యంతో దక్కన్పై బహుజనుల సంక్షేమ బాధ్యత తీసుకొని తొలి బహుజన రాజ్య స్థాపన చేసిన గొప్ప వీరుడనీ అన్నారు. మహాత్మా జ్యోతిరావు ఫూలే కంటే ముందే సామాజిక న్యాయం అమలు చేసిన గొప్ప సామాజిక విప్లవ కారుడని, రాచరికపు వ్యవస్థ నీడలో అగ్రకులాల ఆధిపత్యానికి వ్యతిరేకంగా, జమీందార్లు, జాగీర్దాల అరాచకాలను సహించలేక కడుపు మండి కత్తి పట్టిన వీరుడు అతడని, ఖిలాషాపూర్ను కేంద్రంగా చేసుకొని మొఘలుల ఆధిపత్యాన్ని ఎదిరించి గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడని గుర్తు చేశారు. కులం, మతం, వర్గం, జాతి వంటి సమాజ విచ్ఛిన్నకర అంశాలను పక్కనపెట్టి సమ సమాజ స్థాపన కోసం బహుజనుల ఐక్యంగా ఉద్యమించాని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు యాసారపు వెంకన్న, బత్తిని సాయన్న, గుండెబోయిన నాగరాజు, మొక్క నరేందర్, యాసారపు తిరుపతి, తీగల ముఖేష్, లక్ష్మీనారాయణ, బత్తిని రమేష్, సమ్మయ్య, పల్లెర్ల మొగిలి, బొంగు సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు .

# గోప ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

## -బహుజన విప్లవకారుడు... కుల, మత, జాతివర్గ విభేదాలు లేని సమాజం కోసం కృషి చేసిన మహాయోధుడు- గోపాల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు గౌడ్, -పాపన్న గౌడ్ అనేది కేవలం ఒక చరిత్రలో ఓ పేరు కాదు - అది ఓ శక్తి, ఓ ప్రేరణ- ఖమ్మం గోప గౌరవ అధ్యక్షులు డాక్టర్ కేశగాని రాజశేఖర్ గౌడ్

**ఖమ్మం బ్యూరో సూర్య:**

ఖమ్మం న గరంలో గల లకారం ట్యాంక్ బండ్ వద్ద జరిగిన సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ గౌడ్ 375 వ జయంతి కార్యక్రమం ఖమ్మం జిల్లా గోపా మరియు ఇతర గౌడ సంఘ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గోపా అధ్యక్షులు డాక్టర్ బుల్లి కొండ శ్రీనివాసరావు గౌడ్ మాట్లాడుతూ బహుజన ధిరత్వానికి ప్రతీక సామాన్యులు కూడా నాయకులుగా ఎదగగలరన్న నమ్మకానికి నిలువెత్తు నిదర్శనం మన సర్వాయి పాపన్న అని కొనియాడారు డాక్టర్ కేశగాని రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ సబ్బండ వర్గాల ఆత్మగౌరవ స్ఫూర్తిగా నిలిచిన వ్యక్తిగా తెలంగాణ వీరత్వానికి పరాక్రమానికి ప్రతీక, వెనకబడిన వర్గాల ఆత్మగౌరవ స్ఫూర్తిగా నిలిచిన దీరుడు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో గోపా అధ్యక్షులు తోడేటి దుర్గాప్రసాద్ మరియు బెల్లంకొండ శరత్, కుక్కల నాగేశ్వరరావు మరియు నేరెళ్ల



శ్రీనివాస్ గౌడ్ అమర గాని వెంకటేశ్వర్లు బోడ పట్ల వెంకన్న మరియు బీసీ సంఘాల నాయకులు, గోపాసభ్యులు తదితరులు పాల్గొని సర్దార్ పాపన్న ఆశయ సాధనకు కృషి చేద్దామని తెలిపారు

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**



మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు సోమవారం గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించారు. వారు పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేసి ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన ధీరత్వానికి ప్రత్యేక సర్దార్ సర్వాయి పాపన్న అని, పీడిత జనుల కోసం బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని దార పోసిన మహా యోధుడని పాపన్న అని, నిరంకుశ పాలనకు ఎదురొడ్డి అనగారిన వర్గాల అభ్యున్నతికి పాటుబడిన పాపన్న గౌడ్ తెలంగాణలో పుట్టడం మనందరికీ గర్వకారణం అన్నారు. సామాజిక రాజకీయ సమానత కోసం కృషి చేసిన బహుజన వీరుడు సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాలి. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు చిల్లపల్లి వెంకటేశ్వరరావు, గుణకంటి శ్యామ్ కుమార్, వడ్డుబోయిన చెన్నారావు, యసరపు వెంకటేశ్వర్లు, పర్సా రాఘవులు, పానుగంటి రాఘవులు, పంది రామకృష్ణ, గాజుల రాంబాబు, మారగాని రవి, పెద్దగౌండ్ల సతీష్, పామర్తి నరసింహారావు, గుండు నాగు, సింగ్ శ్రీను, చిట్టి బొమ్మల నరసింహారావు, వంగల వేణు, గంధం పుల్లారావు, పంది గోపి, పానుగంటి శివ, మల్లెల సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణ మాత్రలు పిల్లలకు తప్పనిసరి

## -జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ తేజ

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**



నులిపురుగుల నివారణ మాత్రలు (అల్బెండజోల్) పిల్లలందరికీ తప్పనిసరిగా వేయాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ తేజ అన్నారు. సోమవారం ఆమె మండల పరిధిలోని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జాతీయ నులి పురుగుల నిర్మూలన మ్యాప్ ఆప్ కార్యక్రమంలో భాగంగా సందర్శించారు. వివిధ కారణాల చేత అల్బెండజోల్ మాత్రలు వెయ్యని విద్యార్థులకు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నులి పురుగులు నివారణ చేయడం వలన పిల్లల ఆరోగ్యం మెరుగుపడుతుందని, పోషకాహార లోపం రక్తహీనత తగ్గుతుందని తెలిపారు. పిల్లలకు నులిపురుగుల వ్యాప్తిని తగ్గించడమే లక్ష్యంగా ప్రభుత్వం సంవత్సరంలో రెండుసార్లు కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. తప్పనిసరిగా 19 సంవత్సరాలోపు పిల్లలందరూ అల్బెండజోల్ మాత్రలు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్యురాలు ప్రియాంక, తన్మై, వైద్య సిబ్బంది ఎస్తర్ రాణి, జయలక్ష్మి, ప్రకాష్ రావు, ప్రేమలత, ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# తోడేటి దుర్గాప్రసాద్ ను సత్కరించిన రాష్ట్ర గౌడ సంఘ నాయకులు

**ఖమ్మం బ్యూరో సూర్య:**



ఖమ్మం నగరానికి చెందిన తోడేటి దుర్గాప్రసాద్ తాను చేసిన సామాజిక సేవలకు గుర్తింపుగా ఇటీవల కాలంలో డాక్టరేట్ పొందిన దుర్గాప్రసాద్ కు రాష్ట్ర గౌడ సంఘ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు అమరగాని వెంకన్న గౌడ్ డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు గౌడ్ మరియు డాక్టర్ రాజశేఖర్ గౌడ్ సిఐ బూర నరేష్ గౌడ్ కుక్కల నాగేశ్వరరావు గౌడ్ ఇతర బీసీ నాయకులు కూరాకుల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నాణ్యతతో సత్వరమే పూర్తి చేయండి



**-వైకుంఠధామం భూములను ఆక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకోవాలి, - జూబ్లీహిల్స్ వైకుంఠ దామం తరహాలో మధిర వైకుంఠధామం నిర్మాణం జరగాలని ఆదేశం**

**- మధిర పట్టణ అభివృద్ధి పనులపై మున్సిపల్ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**



మధిర మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మధిర పట్టణ సమగ్ర అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. నెలకు ఒకసారి మున్సి పల్ ఇంజనీర్ ఇన్ చీఫ్, ప్రతి 15 రోజులకు సీఈ స్థాయి అధికారులు విధిగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించాలని ఆయన ఆదేశించారు. నాణ్యతతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల ప్రగతికి సంబంధించి ప్రతి వారం, 15 రోజులు, నెల రోజులు వ్యవధిలో టార్గెట్లు నిర్దేశించుకుని ప్రాజెక్టును పూర్తి చేయాలన్నారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల నిర్మాణానికి సంబంధించి మధిర పట్టణ ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్లను భాగస్వాములను చేయాలని సూచించారు. ప్రతిష్టాత్మమైన ఈ ప్రాజెక్టు పనులపై నేను తరచూ సమీక్ష చేస్తానని ఆయన అధికారులకు తెలిపారు.

అమృత్ స్కీం కింద జరుగుతున్న అభివృద్ధి పనులు, జాలిముడి నుంచి మధిర పట్టణానికి తాగునీటి సరఫరా పనులకు సంబంధించిన అంశాలను డిప్యూటీ సీఎం సమీక్షించారు. మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందుతున్నప్పటికీ స్వల్ప అంతరాయాలు లేకుండా భవిష్యత్తులోనూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాలిమూడి నుంచి మధిర పట్టణ ప్రజలకు తాగునీరు అందించే ప్రణాళికలు రూపొందించినట్టు ఆయన తెలిపారు. వైకుంఠధామం లో జరుగుతున్న పనులను డిప్యూటీ సీఎం సమీక్షించారు. వైకుంఠధామం భూములను ఆక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకోవాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో పనులపై డిప్యూటీ సీఎం ఆరా తీశారు. హైదరాబాదులోని జూబ్లీహిల్స్ వైకుంఠ దామం తరహాలో మధిర వైకుంఠధామం నిర్మాణం జరగాలని ఆదేశించారు.నెల రోజులలో అంబేద్కర్ స్టేడియం పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. మధిర పట్టణంలో చెత్తను పూర్తిగా డంపింగ్ యార్డ్ కు తరలించాలి తప్ప రహదారుల వెంట చెత్త కనిపించడానికి వీల్లేదని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. వరద నీరు వెళ్లిపోవడానికి మున్సిపల్ అధికారులు రూపొందించిన డ్రైనేజీ ప్రణాళికలను సమీక్షించారు. మధిర మున్సిపల్ నూతన భవన నిర్మాణ ప్రణాళికలు, ఎలివేషన్ పనుల పైన సమీక్షించారు. పర్యాటక, మున్సిపల్, రోడ్లు భవనాల ఈ మూడు శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ట్యాంక్ బండ్, ఇతర నగర సుందరీకరణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ అర్బన్ డెవలప్మెంట్ సెక్రటరీ. టి కె శ్రీదేవి, పబ్లిక్ హెల్త్ ఇ.ఎన్ సి భాస్కర్ రెడ్డి, మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్గానిక్ శానిటరీ ప్యాడ్స్ వాడడం మేలు

**- ఎమ్మెల్యే మట్ట రాగమయి.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



మహిళలు, యువతులు ఏ ఇన్వేషన్స్ వారు అందిస్తున్న ఆర్గానిక్ శానిటరీ ప్యాడ్స్ ను నెలసరి సమయంలో వాడటం మేలని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. సత్తుపల్లిలోని చెర్రీస్ రెస్టారెంట్లో ఏ ఇన్నోవేషన్స్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను సోమవారం ప్రారంభించారు. అదేవిధంగా ఆ సంస్థ ఆధ్వర్యంలో తొలిసారిగా అందుబాటులోకి తీసుకొచ్చిన వెల్లో విష్ బయో డిగ్రేడబుల్, ఆర్గానిక్ శానిటరీ ప్యాడ్స్ ను సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జగం అశ్వినితో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ప్రస్తుతం మార్కెట్లో దొరుకుతున్న శానిటరీ ప్యాడ్స్ కు బదులు ఏ ఇన్వేషన్స్ అందిస్తున్న ఆర్గానిక్ ఫ్యాట్స్ ను వాడటం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్టులు లేకుండా, సౌకర్యవంతంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎం రాజేశ్వరరావు, సిడిపిఓ మెహరున్నీసాబేగం, తోట సుజలా రాణి, పలు స్వచ్ఛంద సంస్థల బాధ్యులు కొనకళ్ల సుధారాణి, గాదె నరసింహారెడ్డి, వలపర్ల రవి, ఇనపనూరి రాధాకృష్ణ, కామెర్ల క్రాంతి, జొన్నలగడ్డ రాజు, జంగా సత్యనారాయణ, గట్టె వాసు, కాంగ్రెస్ నాయకులు గాదె చెన్నారావు, దొడ్డ శ్రీనివాసరావు, కమల్ పషా పాల్గొన్నారు.

## పిల్లల్లో ఉత్తేజాన్ని నింపిన కృష్ణాష్టమి వేడుకలు

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**



మండల కేంద్రంలోని స్థానిక షైన్ హైస్కూల్ లో సోమవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు చిన్ని కృష్ణులు, ముద్దులొలికే గోపికమ్మల వేషధారణలో వచ్చి అలరించారు. బుడిబుడి అడుగుల కృష్ణులు పాఠశాలలో దర్శనమిచ్చారు. చిన్నారుల ంతా ఐక్యంగా ఉండి ఉట్టి కొట్టారు. చిన్నారులు ఉట్టి కొడుతున్న దృశ్యాలు కనువిందు చేశాయి. షైన్ హైస్కూల్ యాజమాన్యం సిబ్బంది ఉపాధ్యాయ బృందం కృష్ణాష్టమి వేడుకలలో పాల్గొన్నారు. అనంతరం పిల్లల కళా నైపుణ్యాలను ఉపాధ్యాయుల అభినందించారు. రానున్న రోజుల్లో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆ పాఠశాల కరస్పాండెంట్ షేక్ అన్సర్ పాషా కోరారు. ఈ కార్యక్రమంలో షైన్ హై స్కూల్ డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ శ్వేత, అడ్మినిస్ట్రేషన్ పుచ్చకాయల నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





సామాజిక విప్లవకారుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. 375 వ జయంతి ఉత్సవాలు పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. విఎం బంజర్ గ్రామంలో ఎస్బిఐ బ్యాంక్, పెనుబల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహల వద్ద గౌడ సోదరులు నివాళ్లు అర్పించారు. విగ్రహ దాత, నిర్మాణ కమిటీ సభ్యులు వేముల నరసింహారావు, ఎస్సీ, ఉద్యోగ సంఘాల రిటైర్డ్ సంఘ నాయకులు టి రాజేశ్వరరావు లు జెండా ఆవిష్కరించారు. చిత్రపటానికి కమిటీ సభ్యులు వంగా గిరిజాపతి, మల్లెల శ్రీనివాసరావు, బజ్జూరి నాగేశ్వరరావు, పూలదండ వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ...బడుగులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చును నిరూపించిన గొప్ప సామాజిక విప్లవకారుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. 350 ఏళ్ల క్రిందటి సమసమాజ స్థాపన కోసం కృషి చేసిన ధీరుడు, తెలంగాణలో మొగల్ రాజుల ఆధిపత్యాన్ని అంతం చేయాలని, తాబేదారులు, జమీందారులు, జాగిర్దారులు, దొరలు, భూస్వాములు, చేసిన దురాగతనాల నుండి బానిస విముక్తి కల్పించడానికి, గోల్కొండ కోటపై బహుజనుల జెండా ఎగరవేసిన నాయకుడని అన్నారు. 12వేల మంది గెరిల్లా సైన్యాన్ని, మూడువేల పదతి దళాలు, 500 మందితో రక్షణ దళాలు ఏర్పాటు చేసుకుని %శ్రీ% మొగల్ సైన్యంపై తన సైన్యంతో దాడి చేసి తన సొంత ఊరు కిలాస్పూర్ ను రాజధానిగా చేసుకొని 19675లో సర్వాయి పేటలో రాజ్యాన్ని స్థాపించాడని అన్నారు. 21 విజయదుర్గాలను నిర్మించి, పేద సామాజిక ప్రజానీకం కోసం అనునిత్యం పోరాటం చేసిన యోధుడిగా చరిత్రలో నిలిచి పోయాడని వివరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మాజీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, వేముల కృష్ణయ్య, గౌడ సంఘం మండల అధ్యక్షులు ఈడ.కమలాకర్ రావు, బహుజన, రాజకీయపక్ష నాయకులు పొట్లపల్లి వెంకటేశ్వరావు, బొర్రా కోటేశ్వరరావు, బొర్రా వెంకటేశ్వర్లు, వేముల రవికుమార్, వంగ దామోదర్, మాలోత్ రాధాకృష్ణ, చలమాల నరసింహారావు, కాకా వెంకటేశ్వరరావు, జిల్లెల్ల ప్రసాద్, జిల్లెల్ల శ్రీనివాసరావు, గాయం తిరుపతిరావు, కొలిక్క పోగు.వెంకటేశ్వరరావు , మేక తోటి కాంతయ్య, షేక్.అబ్దుల్లా, పంతంగి వెంకటేశ్వరరావు, అమర్నాద్, నల్లమల్ల అరుణ్ ప్రతాప్, వంగా వెంకటేశ్వరరావు, గోపిశెట్టి. వెంకటేశ్వరరావు, పానుగళ్ళ కేశవులు, దొంతు మాధవ, దేశిని మాధవరావు, బండి. వెంకటేశ్వర్లు, వేముల చిన్న బాబురావు, వంగా నిరంజన్, చిట్టి మోదుల కృష్ణ, మల్లెల్ల. సతీషు,డెంకి వెంకటేశ్వరరావు, బెజవాడ నరసింహస్వామి, బండి రాఘవులు, వంగ రాంబాబు వెంకట్రావు, పుల్లారావు, వాక మధు, వంగ చెన్నారావు, వంగా రాములు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్స్ కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

**-సిఐటియూ వైరా పట్టణ కన్వీనర్ అనుమోలు రామారావు**

**వైరా సూర్య మేజర్ న్యూస్ః-**



ఆగస్టు 25న జరిగే ఆశ వర్కర్స్ కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియూ వైరా పట్టణ కన్వీనర్ అనుమోలు రామారావు కోరారు. సోమవారం సిఐటియూ వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని వైరా పి.హెచ్చ్.సి అధికారి డాక్టర్ హర్షకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటీయూ వైరా పట్టణ కన్వీనర్ అనుమోలు రామారావు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఆశ వర్కర్స్ తో వెట్టి చాకిరి చేయించుకుంటున్న ప్రభుత్వాలు ఆశ వర్కర్ల సమస్యను పరిష్కరించడంలో విఫలమయ్యాయని విమర్శించారు. గత రెండు నెలలుగా ఆశ వర్కర్లకు వేతనాలు అందక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని, ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, అవకాశం ఉన్న ఆశ వర్కర్లను రెండో ఏఎన్ఎంలుగా గుర్తించాలని, పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని తదితర సమస్యల పరిష్కారానికి ఆగస్టు 19న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద, ఆగస్టు 25న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాలు చేపట్టామని తెలిపారు . సెప్టెంబర్ ఒకటో తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమం ఉంటుందని, అప్పటికి ప్రభుత్వం సమస్యలపై స్పందించకపోతే ఆశ వర్కర్లు నిరవధిక నిరాహార దీక్ష చేపడతారని అన్నారు. ఆగస్టు 25న కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాకు అధిక సంఖ్యలో ఆశా వర్కర్లు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు శైలజ, రేణుక, దీప, హైమావతి, మహేశ్వరి, లలిత పాల్గొన్నారు.

# సాంకేతిక విద్యార్థినులకు స్ఫూర్తినిచ్చిన ఇండక్షన్ డే

-ప్రియదర్శిని మహిళల కళాశాలలో
-బి.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థినుల ఇండక్షన్ ప్రోగ్రామ్.





**ఏదులాపురం మున్సిపాలిటీ సూర్య మేజర్ న్యూస్ :** స్థానిక ఖమ్మం రూరల్ మండలంలోని ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో బి.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థినుల కోసం ఇండక్షన్ ప్రోగ్రామ్ ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్, ప్రిన్సిపాల్, అకాడమిక్ డైరెక్టర్, విభాగాధిపతులు, అధ్యాపక వర్గం హాజరయ్యారు.ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ ఈ రోజు మా కళాశాలలో బి.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థినుల ఇండక్షన్ ప్రోగ్రామ్ నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మీరు అందరూ ఇంజనీరింగ్ అనే మహత్తర ప్రయాణాన్ని ఆరంభిస్తున్న సందర్భంలో విద్యార్థినులకు స్వాగతం పలికారు. ఇంజనీరింగ్ చదువు కేవలం పుస్తకాలకే పరిమితం కాదు. ఇది మీ జ్ఞానం, సృజనాత్మకత, క్రమశిక్షణ, విలువలు పెంపొందించే ఒక వేదిక. ఈ నాలుగేళ్లలో మీరు నేర్చుకునేది భవిష్యత్తులో మీ జీవితం తీర్చిదిద్దుతుందని, మా కళాశాలలో ఉన్న అధ్యాపకులు, సదుపాయాలు, పరిశోధన వాతావరణం మీ అభివృద్ధికి బలంగా నిలుస్తాయని, మీరు కష్టపడి పనిచేసి, సాంకేతికతను నేర్చుకొని, సమాజానికి ఉపయోగపడే ఇంజనీర్లుగా ఎదగాలని తెలిపారు.ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్య అనేది కేవలం ఒక డిగ్రీ కోసం కాదు, విజ్ఞానాన్ని ఆచరణలోకి తేవడానికి ఒక మార్గం. మీరు ఈ నాలుగేళ్లలో నేర్చుకునేది మీ జీవితానికి బలమైన పునాది అవుతుందని, మా కళాశాలలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, పరిశోధన అవకాశాలు, ప్రాజెక్ట్ వర్క్, ఇంటర్న్‌షిప్‌లు, వ్యక్తిత్వ వికాస శిక్షణలు లాంటి అనేక అవకాశాలు ఉన్నాయని , వీటిని సమర్థవం తంగా ఉపయోగించుకోవాలని విద్యార్థినులకు విజ్ఞప్తి చేశారు,విద్యార్థినులు ఎల్లప్పుడూ సమ యపాలన, క్రమశిక్షణ, నిజాయితీ, కష్టపడి పనిచేసే ధోరణి అలవర్చుకుంటే తప్పకుండా విజయాన్ని సాధిస్తారని,ఈ నాలుగేళ్ల ప్రయాణంలో మా అధ్యాపక వర్గం ఎల్లప్పుడూ మీకు మార్గదర్శకులుగా ఉంటారని,మీరు ఆత్మవి శ్వాసంతో ముందుకు సాగుతూ, కొత్త సాంకేతికతలను నేర్చుకొని, సమాజానికి సేవ చేయగలిగే ఇంజనీర్లుగా ఎదగాలని, కళాశాలలో లభించే సౌకర్యాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, పరిశో ధన, ప్రాజెక్ట్ వర్క్ అవకాశాల గురించి వివరి ంచారు.అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని తనలోని ప్రతిభను వెలికి తీసుకొని, భవిష్యత్తు నాయకులుగా, సమాజానికి సేవ చేయగలిగిన ఇంజనీర్లుగా ఎదగాలని, విద్యార్థినులు పట్టుదలతో చదువుకోవాలని, కొత్త సాంకేతికతలను నేర్చుకొని సమాజానికి ఉపయోగపడే ఇంజనీర్లుగా తయార ుకావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు మరియు మొదటి, రెండోవ సంవత్సర విద్యార్థినులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సాంస్కృతిక ప్రదర్శనలు, మోటివేషన్ సెషన్స్, ఇంటరాక్టివ్ ప్రోగ్రామ్స్ నిర్వహిం చబడ్డాయి. చివరగా విద్యార్థినులు తమ అభిప్రాయాలను పంచుకొని కళాశాల అధ్యాపక వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

## నేషనల్ కన్వెన్షన్ సదస్సులో రాజ్యాంగ గ్రంధాన్ని అందుకుంటున్న ప్రముఖ జర్నలిస్ట్ బాబురావు




**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**
హైదరాబాదులోని రవీంద్ర భారతిలో జరిగిన నేషనల్ కన్వెన్షన్ రాజ్యాంగ పరిరక్షణ సదస్సులో ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ జాతీయ అవార్డుల గ్రహీత ఇండియన్ జర్నలిస్టుల యూనియన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు మోటపోతుల బాబురావుకు నేషనల్ ప్రతినిధులతో పాటు రాష్ట్ర ప్రతినిధుల చేతుల మీదగా భారత రాజ్యాంగ గ్రంధాన్ని అందుకున్నారు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ సదస్సులో ప్రముఖ జర్నలిస్టు బాబురావు టీం లీడర్ గా వ్యవహరించారు. నేషనల్ కన్వెన్షన్ సదస్సు జయప్రదంలో తన పాత్ర లేకపోలేదు.ఈ సందర్భంగా హాజరైన జాతీయ నేతలు ఏఐసిసి ఎస్సి డిపార్ట్మెంట్ చైర్మన్ శ్రీ రాజేంద్రపాల్ గౌతమ్,తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహనీయుడు రచించినటువంటి భారత రాజ్యాంగ గ్రంధాన్ని అతిరథ మహారథుల సమక్షంలో బాబురావుని అభినందిస్తూ వారి చేతుల మీదుగా రాజ్యాంగ గ్రంధాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లోనే పేరొ%శీ%దిన గొప్ప మహానుభావుడు భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించినటువంటి భారత రాజ్యాంగాన్ని జాతీయ నేషనల్ సదస్సులో ప్రముఖులు చేతుల మీదుగా బహుకరించటం తమకెంతో సంతోషాన్ని కలిగించిందని, మహానుభావుల స్ఫూర్తితో భవిష్యత్తులో సేవా కార్యక్రమాలు చేయుటకు వారి ప్రేరేపణ ఎంతో దోహద పడిందని అన్నారు.కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నేషనల్ చైర్మన్ ఉదిత్ రాజ్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ కే మహేష్రాజ్,టీం లీడర్ జూగుంట్ల శ్రీనివాసరావు తో పాటు పలువురు నేషనల్ ప్రముఖులు రాష్ట్ర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## తాళాలు పగలగొట్టి ఇంట్లో సొత్తు చోరీ



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
మండల కేంద్రంలోని బోనకల్ - ఖమ్మం ప్రధాన రహదారి లోని చిరునోముల క్రాస్ రోడ్డు వద్ద ఓ ఇంట్లో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడి రూ. 3 లక్షల నగదు, మూడు తులాల బంగారు నల్లపూసల గొలుసు, ఎనిమిది తులాల వెండి పట్టీలను దోచుకున్నారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక చిరునోముల క్రాస్ రోడ్ లోని పాపబత్తిని ఇజ్రాయిల్ (ఇసాక్) దంపతులు ఇంటికి తాళాలు వేసి జగ్గయ్యపేటలోని బంధువుల ఇంటికి వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేరన్న విషయాన్ని గమనించిన దొంగలు ఆదివారం రాత్రి సమయంలో ఇంటి ప్రధాన ద్వారం తాళాలు పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించారు. ముందు గదిలో ఉన్న బీరువాలో రూ. 3 లక్షల నగదు, మూడు తులాల బంగారపు నల్లపూసల గొలుసు, 8 తులాల పట్టీలు దోచుకెళ్లారు. ఈ చోరీ ప్రయత్నంలో సదరు యజమానికి సంబంధించిన మరో రెండు గదుల తాళాలు పగలగొట్టి ఆ గదులలో ఉన్న బీరువాల్లో విలువైన వస్తువుల కోసం వెతికారు. సోమవారం ఇంటికి చేరుకున్న యజమాని ఇంటికి తాళాలు పగలగొట్టి ఉండటంతో లబోదిబోమంటూ స్థానిక పోలీసులకు సమాచారం అందించగా స్థానిక ఎస్సై పొదిల వెంకన్న తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు. మరిన్ని వివరాల కోసం ఖమ్మం క్లూస్ టీం రంగంలోకి దిగి వేలి ముద్రలను సేకరించారు. ఖమ్మం సెంట్రల్ క్రైమ్ స్టేషన్ సీఐ రాజు, ఎస్ఐ వరాల శ్రీనివాస్ తమ సిబ్బందితో కలిసి ఘటనా స్థలం వద్ద వివరాలను సేకరించారు. బాధితుడి కుమారుడు పాపబత్తిని రవితేజ చోరీ ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అదే రోజు రాత్రి రావినూతల గ్రామంలో గింజపల్లి తిరుపతమ్మ ఇంట్లోకి దొంగలు తాళాలు పగల గొట్టి చోరీకి ప్రయత్నించారు. అయితే ఈ ప్రయత్నం లో ఎటువంటి విలువైన వస్తువులు చోరీకి గురి కాలేదని ఆ ఇంటి యజమాని కృష్ణ తెలిపారు.

## స్థానిక సంస్థలు ఎన్నికల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** జిల్లా కార్యదర్శి దండి సురేష్ స్థానిక సంస్థలు ఎన్నికలే విజయం సాధించడమే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పని చేయాలి సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పిలుపునిచ్చారు. సోమవారం ఖమ్మం రూరల్ మండల పల్లెగూడెం గ్రామంలో జరిగిన సిపిఐ మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. మౌలానా, సుధాకర్, కమలాకర్, రామ్మూర్తి, వెంపటి సురేందర్, సిహెచ్ సీతామహాలక్ష్మి తదితర మండల కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీత విశ్వతేజకి కాంగ్రెస్ నాయకులు సన్మానం



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**
ఉత్తమ ఎస్ఐ (ఏదులాపురం మున్సిపాలిటీ) అవార్డు గ్రహీత విశ్వతేజ్ సన్మానం. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్నటువంటి విశ్వతేజ్ ఎన్నో కష్టమైనటువంటి కేసులను కూడా సీఐ రాజు సహకారంతో ఎంతో తెలివితో చాకచక్యంగా సాహసంతో సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం గుర్తించి ఉత్తమ ఎస్ఐగా అవార్డు బహూకరించడం ఏదులాపురం మున్సిపాలిటీ గర్వకారణం అని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సై విశ్వతేజ్ ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంపటి రవి , పాలేరు నియోజకవర్గఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్.పి. చారీ , కళ్లెం శేషిరెడ్డి, వెంపటి వెంకన్న , నాగటి నరేష్ ,కేశిరెడ్డి సురేష్ రెడ్డి , రాకేష్ రెడ్డి,గుమిడల్లా దాస్ ( గుదిమల్ల ) తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుల పెట్టే ఏర్పాటు





**సూర్య ప్రతినిధి, ఖమ్మం**
ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కంప్లైంట్/గ్రీవెన్స్ బాక్స్ సోమవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ గ్రీవెన్స్ బాక్స్‌లో ప్రతి రోజు పౌరులు తమ అర్జీలు, ఫిర్యాదులు సమర్పించే వీలుండేలా ప్రత్యేక చర్యలు తీసుకోబడ్డాయి.ఈ బాక్స్‌ను మున్సిపల్ కమిషనర్ సమక్ష ంలో ఓపెన్ చేసి, అందిన అర్జీలు/ఫిర్యాదుల సంఖ్యను పరిశీలిస్తారు. అనంతరం, ఆ అర్జీలను సంబంధిత విభాగాధిపతులకు పంపిస్తూ, వాటి పరిష్కారం కోసం తగిన సూచనలు ఇస్తారు ఇకపై పౌరుల నుండి అందిన ప్రతి అర్జీ పరిష్కారం అయ్యే వరకు నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుంది. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యత , అందుకు అనుగుణంగా పారదర్శకంగా ఈ వ్యవస్థను అమలు చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం మేయర్ పూనుకొల్లు నీరజ తో కలిసి మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.ప్రజల నుంచి సమస్యలను స్వీకరించి, తక్షణమే స్పందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని మూడు ముఖ్యమైన జోన్లలో నిర్వహించారు:

కొత్త మున్సిపల్ కార్యాలయం లో ప్రజావాణి కార్యక్రమం తో పాటు నార్త్ జోన్ - బల్లేపల్లి నార్త్ జోనల్ కార్యాలయం సౌత్ జోన్ - పాత మున్సిపల్ కార్యాలయం కార్యక్రమాల్లో వార్డ్ ఆఫీసర్లు, ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది, టౌన్ ప్లానింగ్ అధికారులు, సానిటేషన్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి, వాటిని సంబంధిత శాఖలకు పంపారు.

# ఫొటో గ్రఫీ పోటీల్లో పెనుబల్లి మండల వాసికి బంగారు పతకం

## -సాధించిన కొప్పుల గోపాల్ రావు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

ఫొటో గ్రఫీ పోటీలో పెనుబల్లి మండల వాసి బంగారు పతకం సాధించాడు. వరల్డ్ ట్రైబల్ డే సందర్భంగా పెనుబల్లి మండలం, పాత కారాయిగూడెం గ్రామానికి చెందిన ఆర్ట్ ఫొటోగ్రాఫర్ కొప్పుల గోపాలరావుకు ప్రతిష్ఠాత్మక సర్టిఫికేట్ ఆఫ్ మెరిట్ అవార్డు 2025తో పాటు బంగారు పతకాని అందుకున్నాడు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలోని బాలోత్సవ్ భవన్లో జరిగిన ఫోటో ఎగ్జిబిషన్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతిక కమిషన్ ఆధ్వర్యంలో ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రాఫిక్ కౌన్సిల్ (ఐఐపీసీ), ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా (పిఎఐ ) సంయుక్తంగా వేదికగా నిలిచాయి. ఈ వేడుకలో ముఖ్య అతిథులుగా హాజరైన ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, పై వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కొంపల్లి సుందర్, ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక చైర్మన్ తమ్మా శ్రీనివాసరెడ్డి, మాజీ డిప్యూటీ స్పీకర్ బుద్ధ ప్రసాద్, మాజీ ఎంపీ డా. గోకరాజు గంగరాజు, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ సీఈఓ ఆర్. మల్లిఖార్జునరావు గోపాలరావుకు ఈ గౌరవాన్ని అందజేశారు. ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు గొల్ల నారాయణరావు, వెంకటరమణ, ఉపాధ్యక్షుడు డాక్టర్ కొంపల్లి సుందర్‌తో పాటు దేశవ్యాప్తంగా పలువురు ఫోటోగ్రాఫర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కళను కేవలం వృత్తిగా కాకుండా అభిరుచి, అభ్యాసం, అంకితభావంతో కొనసాగిస్తే ప్రపంచం గుర్తింపు ఇస్తుందనే విషయాన్ని కొప్పుల గోపాలరావు అందుకున్న ఈ అవార్డు మరింత బలపరచింది. పల్లెటూరి వాతావరణంలో పెరిగినా, తన కెమెరా కళ్లతో ప్రపంచాన్ని కొత్త కోణంలో చూపించగలిగిన ఆయనకు లభించిన ఈ గౌరవం, ఆర్ట్ ఫోటోగ్రఫీ రంగానికి మరో కొత్త ఉత్సాహాన్ని నింపిందని పలువురు శుభాకాంక్షలు తెలిపారు.






# విద్యుత్ శాఖ సేవలు అభినందనీయం

## -విద్యుత్ ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందజేత
## -తహసీల్దార్ సూర్య నారాయణ మూర్తి

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....

విద్యుత్ సరఫరాకు అంతారాయం ఏర్పడకుండా నిరంతరం పనిచేస్తున్న విద్యుత్ శాఖ సేవలు అభినందనీయం అని పెనుబల్లి మండల తహసీల్దార్ ప్రశంసించారు.విద్యుత్ శాఖ ఉద్యోగుల ఉత్తమ సేవలకు పెనుబల్లి మండల తహసీల్దార్ ఎస్వి సూర్య నారాయణ మూర్తి ప్రశంస పత్రాలను అందజేసారు. పెనుబల్లి మండల కేంద్రంలో విద్యుత్ శాఖలో పనిచేస్తున్న లైన్ మాన్ షేక్ మహబూ అలీ, అసిస్టెంట్ లైన్ మ్యాన్ ఎస్ కే యాకూబ్ లు తమ విధులతో పాటు ప్రజలకు విద్యుత్తు సరఫరా కు అంతరాయం లేకుండా సేవలందిస్తున్నందుకు గాను ఇరువురికి సోమవారం తన కార్యాలయంలో తాసిల్దార్ ఎస్ వి నారాయణ మూర్తి ప్రశంస పత్రాలను అందజేశారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుని విద్యుత్ వినియోగదారులకు అసౌకర్యం కలగకుండా పనిచేస్తూ పిర్యాదులకు వెంటనే స్పందించి మరమ్మతులు చేసి విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా విధులు నిర్వహిస్తున్నందుకుగాను విద్యుత్ శాఖ అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ పెనుబల్లి అసిస్టెంట్ ఇంజనీర్ జి. రవితేజ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నదమవ్వాలి

## - సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా
## - రాబోవు భవిష్యత్తు యువతరానిదే : దండి



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** గెలుపు అవకాశాలను అధ్యయనం చేసుకుంటూ సిపిఐ శ్రేణులు స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం అవ్వాలని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా పిలుపునిచ్చారు. సోమవారం పల్లెగూడెం గ్రామంలో ఖమ్మం రూరల్ మండలం కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. తొలుత ఇటీవల మృతి చెందిన పార్టీ సభ్యులు , సానుభూతిపరులకు రెండు నిమిషాలు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నువ్వుల మోహన్ రావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో మౌలానా మాట్లాడుతూ... ఎదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలం సిపిఐ పార్టీకి బలమైన కేంద్రాలు అన్నారు. అందుకు తగ్గట్టుగానే ఎన్నికలలో గల మన కీలక భూమిక ను ప్రజల్లోకి వెళ్లేలా దిశా నిర్దేశం చేశారు.కలిసివచ్చే అంశాలను సద్వినియోగం చేసుకుంటూ ఎర్రజెండా రెపరెపలాడేందుకు ప్రతి కార్యకర్త సైనికుల కృషి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ... మున్ముందు యువతరం సిపిఐ లో కీలక భూమిక పోషించబోతున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సైతం ఈ సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి అన్నారు. అందుకు అనుగుణంగానే ఈ ప్రాంత పరిధిలోని యువతను నాయకత్వ దిశగా ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. పార్టీ సంస్థాగతంగా బలోపేతం అయ్యేలా విస్తరణ వైపు ప్రయత్నం చేయాలని గ్రామ నాయకత్వానికి సూచించారు. . జిల్లా పార్టీ నుంచి ఇందుకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం పార్టీ గుర్తించిన ఎంపీటీసీ స్థానాలలో గెలుపు దిశగా చర్చించారు. ఆయా పరిధిలలో శాఖ సమావేశాలు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. అలాగే ఎదురవుతున్న రాజకీయ ప్రతికూల పరిస్థితులపై కులం కుశంగా సభకు కౌన్సిల్ సభ్యులు విన్నవించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు లింగ వెంకట నారాయణ ఎడ్లపల్లి శంకరయ్య పగిళ్ల వీరభద్రం వెంపటి సురేందర్, ఏఐటీయూసీ జిల్లా నాయకురాలు సీతామాలక్ష్మి, సిపిఐ సీనియర్ నాయకుడు తేలపూడి కిషన్ రావు, మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, సహాయ కార్యదర్శి బానోతు రామ్మూర్తి ,కళింగ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పెరుమాళ్ళ కృష్ణ మూర్తికి పితృవియోగం


## -పలువురు సంతాపం ఘన నివాళులు
## -లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం



వైరా సూర్య మేజర్ న్యూస్::

వైరా సాకేత్ కృష్ణ హాస్పిటల్ చైర్మన్ లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి తండ్రి పెరుమాళ్ళ అనంతరాములు (91) సోమ వారం ఉదయం తన స్వగృహంలో కన్నుమూశారు. కుటుంబ సభ్యులు అనుమతితో ఖమ్మం నేత్రనిధికి వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదా నానికి ముందుకు వచ్చి అందించారు పెరుమాళ్ళఅనంత రాములు మృతి పట్ల పాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు లగడపాటి ప్రభాకర్ రావు ఉండ్రు శ్యాంబాబు నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాదరావు పెనుగొండ ఉపేందర్ రావు మిట్టపల్లి వెంకటరమణ చింతలపూడి వెంకటేశ్వరరావు చింతోజు నాగేశ్వరరావు కొల్లా రాంబాబు రంగా సత్యనారాయణ కొమిరిశెట్టి శ్రీధర్ గజ్జల కృష్ణమూర్తి మిట్టపల్లి నాగేశ్వరరావు మిట్టపల్లి సత్యంబాబు కాటేపల్లి రామకృష్ణ మిట్టపల్లి పల్లి శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల రంగారావు కట్ల నాగరాజు తదితరులు నివాళులర్పించి తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు

# పారిశుద్ధ్య లోపాన్ని నివారించండియామాల గోపాలరావు




వైరాసూర్య మేజర్ న్యూస్::

వైరా మండలంలో ఉన్న గ్రామ పంచాయితీలలో పారిశుద్ధ్యం లోపించిందని గ్రామాలలో మలేరియా జ్వరాలు వ్యాపిస్తున్న గ్రామాలను శుద్ధి చేయడంలో అధికారులు విఫలమైతున్నారని సిపిఐ మండల కార్యదర్శి యామల గోపాలరావు సోమవారం గ్రీవెన్స్ లో ఎంపీడీవోకి మెమోరాండం అందించారు గ్రామపంచాయతీలకు ట్రాక్టర్స్ ఉన్నా డీజిల్ లేదు డబ్బులు లేవని సాకుతో గ్రామపంచాయతీలలో చెత్త బండ్లు తిప్పకుండా గ్రామపంచాయతీ అధికారులు గ్రామాలను మురికి మయం చేస్తున్నారని మెమోరడంలో పేర్కొన్నారు అలాగే ఒక్కొక్క గ్రామ పంచాయతీలలో ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు ఉన్నా వర్షాకాలానికి వచ్చే జరము జలుబు లతో కూడిన వ్యాధులు వస్తున్నాయని గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లకుండా ఉండటంతో దోమల బెడద విపరీతంగా ఉన్నదని పేర్కొన్నారు గ్రామపంచాయతీ పరిధిలో చెత్త బండ్లు తిరగక ఎక్కడ చెత్త అక్కడే పేరుకు పోతుందని అన్నారు అధిక వర్షాలకు గ్రామపంచాయతీ వీధులలో గుంతలు పడి దోమలు చేరి దుర్వాసనలు కొడుతున్న గ్రామ పంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు వీధి కుక్కలు రహదారులలో వెళ్ళుచున్న వారిపై దాడి చేస్తున్నాయని గ్రామపంచాయతీ అధికారులు పూర్తిగా నిద్రమత్తులో ఉండి ఎవరు ఫోన్ చేసినా స్పందించకుండా ఉంటున్నారని ప్రతి గ్రామపంచాయతీలలో నెలలో రెండు సార్లు వైద్య క్యాంపులు పెట్టి వాతావరణ పరిస్థితులు వచ్చే వ్యాధులను అరికట్టాలని అన్నారు ప్రజలు విష జ్వరాలకు బలికాకుండా నివారించాలని గోపాల్ రావు అధికారులను కోరారు కార్యక్రమంలో గారపాటి అశోక్ ఎర్రిమల్లి నారాయణ మిట్టపల్లి రాఘవరావు కొండ రామకృష్ణ ఓర్సు శ్రీనివాసరావు గురుమూర్తి ఎస్కే యాకుబాలి తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల్లో ఉత్తేజాన్ని నింపిన కృష్ణాష్టమి వేడుకలు



బోనకల్ సూర్య (మేజర్ న్యూస్): మండల కేంద్రంలోని స్థానిక షైన్ హైస్కూల్ లో సోమవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు చిన్ని కృష్ణులు, ముద్దులొలికే గోపికమ్మల వేషధారణలో వచ్చి అలరించారు. బుడిబుడి అడుగుల కృష్ణులు పాఠశాలలో దర్శనమిచ్చారు. చిన్నారులంతా ఐక్యంగా ఉండి ఉట్టి కొట్టారు. చిన్నారులు ఉట్టి కొడుతున్న దృశ్యాలు కనువిందు చేశాయి. షైన్ హైస్కూల్ యాజమాన్యం సిబ్బంది ఉపాధ్యాయ బృందం కృష్ణాష్టమి వేడుకలలో పాల్గొన్నారు. అనంతరం పిల్లల కళా నైపుణ్యాలను ఉపాధ్యాయుల అభినందించారు. రానున్న రోజుల్లో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆ పాఠశాల కరస్పాండెంట్ షేక్ అన్సర్ పాషా కోరారు. ఈ కార్యక్రమంలో షైన్ హై స్కూల్ డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ శ్వేత, అడ్మినిస్ట్రేషన్ పుచ్చకాయల నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగు వేతనాలు చెల్లించాలి

**-ఆశ వర్కర్స్ సమస్యలు పరిష్కారానికి ధర్నా- వైద్యాధికారికి వినతి పత్రం.**




ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:- ఆశా కార్యకర్తల పెండింగు వేతనాలను వెంటనే చెల్లించాలని మండల సిఐటియు నాయకులు సగుర్తి సంజీవరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారం కొరకు సిఐటియు ఆధ్వర్యంలో ఆశా యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఎర్రుపాలెం మండల మండల పరిధిలోని బనిగండ్లపాడు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సంజీవరావు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనంగా 18 వేల రూపాయలు చెల్లించాలని ఆశా కార్యకర్తలకు ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీల నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 19న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద ధర్నాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు సుధా, ధనలక్ష్మి, సుజాత, పాల్గొన్నారు.

## పోలంపల్లి పంచాయతీలో వేగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం



సింగరేణి సూర్య మేజర్ న్యూస్ సింగరేణి (కారేపల్లి ఆగష్టు 18): పోలంపల్లి గ్రామ పంచాయతీలో ప్రభుత్వం నుండి మంజూరైన 20 ఇందిరమ్మ గృహా లు వేగంగా నిర్మాణాలు సాగుతు న్నాయని మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బద్రు నాయక్ అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే నాల్గు ఇండ్లు స్లాబు లెవల్ వచ్చాయని మిగతావి లెంటల్ లెవల్ కు చేరుకున్నాయన్నారు. కేంద్ర మహిళా నిర్మిస్తున్న లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు బిల్లులు మంజూరు అవుతుండడంతో ఉత్సాహంగా నిర్మాణాలు సాగిస్తున్నట్లు ఆయన తెలిపారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించిన వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. ఇండ్ల నిర్మాణంలో ఎప్పటికప్పుడు బిల్లులు ఆన్లైన్లో అప్లోడ్ చేస్తున్న ఏ ఈ నాగేంద్రబాబు , గ్రామ పంచాయతీ కార్యదర్శి రవికుమార్ కు ధన్యవాదాలు తెలిపారు. అందరి సహకారంతో పోలంపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.

# హక్కుల సాధనకు సంఘటితమవుదాం..

**-శాంతి మార్గంలో పయనిద్దా%శీ..**
**-ఖమ్మం కార్పొరేషన్ లో శరవేగంగా ఆర్పివి నూతన కమిటీల నియామకాలు..**
**-నూతన కమిటీ నేతలకు జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ ఘన సత్కారం..**




ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్: భారత దేశంలో ముస్లిం మైనార్టీల ఐక్యతను విచ్ఛిన్నకర శక్తులకు శాంతి మార్గంలో తగిన గుణపాఠం చెప్పేందుకు తమ రాజ్యాంగ పరిరక్షణ వేదిక ముందుకు సాగుతుందని ఆ సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి పేర్కొన్నారు..సోమవారం ఖమ్మం నగరంలోని నిజాంపేట ప్రాంత నూతన కమిటీని నియమించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.. గత అనేక ఏండ్లుగా కేంద్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీల పట్ల వివక్ష చూపుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. భారత దేశ వ్యాప్తంగా గల ముస్లిం మైనారిటీల భావిష్యత్, ముస్లిం మైనారిటీల ప్రతిష్ట, దేశ హితం, సమైక్యత సమగ్రత, లౌకికత, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం విలువలను కాపాడే%శీ%దుకు తమ సంస్థ కృషి చేస్తుందని తెలిపారు. రిజర్వేషన్ల పరిరక్షణ కోసం దేశవ్యాప్త ముస్లిం మైనార్టీలను ఏకతాటిపై నడిపించేందుకు తన సంస్థ ఎల్లవేళలా కృషి చేస్తుందని ఆయన వెల్లడించారు. నూతన కమిటీ నేతలకు సంస్థ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ శాలువాతో ఘనంగా సత్కరించారు.. ఆర్ పి వి. సంస్థ నిజాంపేట నూతన కమిటీ నియామకం..రాజ్యాంగ పరిరక్షణ వేదిక నిజాంపేట నూతన కమిటీ నియామకం జరిగింది.నూతన అధ్యక్ష కార్యదర్శులుగా డాక్టర్ ఖైజరుల్లాహ్, మహమ్మద్ అహ్మద్ పాషా (మున్నా భాయ్), గౌరవ సలహాదారులుగా జనాబ్ ఎండి హబీబ్ సాహెబ్, జనాబ్ షేక్ గౌస్, జనాబ్ జహుర్ సాహెబ్, జనాబ్ బషీర్ సాహెబ్, జనాబ్ ఖాజా సాహెబ్, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ అఫ్జల్ అలీ, మొగల్ ఫయాజ్ బెగ్, సహాయ కార్యదర్శిగా మొహమ్మద్ షానవాజ్ అలీ, కోశాధికారిగా నూర్జహాన్ కరీంలను నియమించారు.. ఈసీ సభ్యులుగా మహమ్మద్ ఆదిల్, షేక్ బాబు మియా, ఎండి రఫీల నూతన కమిటీ నియామకం పట్ల ఖమ్మం జిల్లా ముస్లిం మైనార్టీ ప్రజలు, తెలంగాణ రాష్ట్ర రాజ్యాంగ పరిరక్షణ వేదిక ముఖ్య బాధ్యులు హర్షం వ్యక్తం చేశారు..

ఈ సందర్భంగా నూతన కమిటీ నేతలు నిజాంపేట మస్జిద్ మౌజన్ మహమ్మద్ అర్షద్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు.. ఈకార్యక్రమంలో ఆర్పివి మోమినాన్ అధ్యక్షులు అడ్వకేట్ నూరుల్ హక్, ఆర్.పి.వి. మోమినాన్ కమిటీ గౌరవ సలహాదారులు జనాబ్ సయ్యద్ ఇస్మాయిల్, జనాబ్ హాఫీస్ జాకీ ఉల్లాహ్ సీనియర్ నాయకులు ఖలీల్ అహ్మద్ (విశ్రాంత ఉపాధ్యాయులు), నిజాంపేట ముస్లిం మైనార్టీ నాయకులు, పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ నజీరుద్దీన్, పాండురంగాపురం మస్జిద్ - ఎ - ఖుబా మాజీ సదర్ మహమ్మద్, రెహమాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం తేవాలి

**-పొన్నం వెంకటేశ్వరరావు (తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి)**
**-సంక్షేమ పథకాలను నిజమైన పేదలకే వర్తింప చేయాలి**
**-మెరుగు సత్యనారాయణ, ఎర్ర శ్రీనివాసరావు**






కల్లూరు ఆగస్ట్18(సూర్య న్యూస్): తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ మహాసభ సోమవారం తన్నీరు కృష్ణార్జునరావ్, పిల్లి నాగమణి, పులి కృష్ణయ్య అధ్యక్ష వర్గమున కల్లూరులో స్వాగత్ రెస్టారెంట్లో జరిగింది. ఖమ్మం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే ప్రయత్నంలో భాగంగా కేంద్రంలో 50 లక్షల 60 వేల కోట్ల బడ్జెట్ పెరిగిన కేవలం 69 వేల కోట్లు కేటాయించి ఉపాధి కూలీలకు కూలి గిట్టుబాటు కాకుండా అన్యాయం చేస్తుందని ఆయన విమర్శించారు. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ పనులు తగ్గి, కూలి కోసం ఎదురుచూస్తున్న కూలీలకు పని కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం ఉపాధికి నిధులు తగ్గించడం వల్ల ఇతర పనులకు కారు చౌకగా కూలీలు శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆయన అన్నారు. గ్రామాలలో ఆదాయం లేక వైద్యం కుటుంబ అవసరాలకు కుటుంబ పోషణకు ఆర్థిక వనరులు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కూలి చట్టం అమలు చట్టం అమలు కోసం, వ్యవసాయ కార్మికుల భద్రత రక్షణ కోసం సమగ్ర కూలి చట్టం తేవాలని ఆ చట్టం అమల్లోకి గ్రామపంచాయతీలను, వేదికలుగా నిర్ణయించాలని పంచాయతీ పరిధిలో కేరళ తరహాలో నమోదు చేసి పనులన్నిటికీ రేట్లు నిర్ణయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కేంద్ర బడ్జెట్లో 3 లక్షల కోట్లు కేటాయించి ఉపాధికి రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని సంవత్సరంలో ప్రతి సభ్యుడికి 200 రోజులు ఉపాధి పని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు కూలీల రక్షణకు భద్రతకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మెరుగు సత్యనారాయణ మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు ఉపాధి కూలీలకు పౌష్టిక ఆహార పదార్థాలు, కుటుంబ అవసరాలకు అందుబాటులో లేక నిత్యవసర వస్తువులు ధరలతో అనేక ఇబ్బందులు పడుతున్నారని పేద కుటుంబాల పోషణ రక్షణ కోసం ప్రతి కూలి కుటుంబానికి నెలకు పదివేల రూపాయలు ప్రభుత్వం ఇచ్చి రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులు అందించాలని డిమాండ్ చేశారు. వీటి సాధన కోసం ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ సంపదను పేదల కష్టార్జితాన్ని ప్రభుత్వానికి ప్రభుత్వానికి పన్నుల రూపంలో వచ్చిన సంపదను అంబానీ, ఆదానీలకు దోచి పెడుతున్నారని అన్నారు సమస్యల పరిష్కారం చేతకాక కట్టుకునే బట్టల మీద, మనసుల ఆహార అలవాట్ల మీద ఆంక్షలు విధించి దళితులను గిరిజనులను మహిళలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా వ్యవసాయ కార్మికులు, పేదలు ఐక్యంగా పోరాడాలి అన్నారు. సిఐటియు జిల్లా నాయకులు చలమాల విఠలరావు, రైతు సంఘం నాయకులు మాదాల వెంకటేశ్వరరావు, సామినేని హనుమయ్య పాల్గొన్నారు,ఈ మహాసభలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా తన్నీరు కృష్ణార్జునరావు. జాజిరి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితోపాటు 17 మంది నూతన కమిటీ సభ్యులుగా ఎన్నికైనారు. కమిటీ సభ్యులు చెమట విశ్వనాథం, కోవారపు లక్ష్మణరావు, ఎలిగినేని రామారావు, మన్నేపల్లి రామారావు. గాయం తిరుపతి రావు, దామ తొట్టి పుల్లయ్య, రాజనేని మంగమ్మ తరితరులని సభ్యులు గా ఎన్నుకున్నారు.

# మండలంలో ఎమ్మెల్యే పాయం విస్తృత పర్యటన

**5 గ్రామాల్లో రూ 75 లక్షలతో నూతనంగా నిర్మించిన 22 సిసి రోడ్లకు ప్రారంభోత్సవం**

**ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన**

**సమస్యలపై గ్రామస్తుల నుండి దరఖాస్తుల స్వీకరణ**




**పినపాక,సూర్య (మేజర్ న్యూస్)-** పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని ఐదు గ్రామ పంచాయతీల్లో (ఏడూళ్ళ బయ్యారం,చింతల బయ్యారం, పాతరెడ్డిపాలెం, వెంకట్రావుపేట, జగ్గారం, వెంకటేశ్వరపురం, గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రూ 75 లక్షలతో నూతనంగా నిర్మించిన 22 సిసి రోడ్లకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ గ్రామాల్లో మౌళిక సదుపాయాలకు ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. గ్రామాలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన లక్ష్యమన్నారు. గ్రామాల్లో సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. పోతిరెడ్డిపల్లి గ్రామంలోని పలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మండల పర్యటనలు భాగంగా పలు గ్రామాల ప్రజలు సమస్యలపై దరఖాస్తులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీల్ కుమార్, పిఆర్‌డిఈ వస్య నాయక్, ఏ.ఈ వంశీ, విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్, ఇరిగేషన్ ఏ.ఈ నరేష్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో వీరభద్ర స్వామి, ఆయా గ్రామ పంచాయతీల సెక్రటరీలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం, నాయకులు పేరం వెంకటేశ్వరరావు, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కొర్స ఆనంద్, గొగ్గలి రామకృష్ణ, తోలేం అర్జున్, బందారు సాంబ, పొనగంటి శివకృష్ణ, మల్లయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గుండ్లరేవు రైతుల పొలాలకు వెళ్లే దారి సమస్యను పరిష్కరించండి

**తహశీల్దార్ కు వినతి పత్రం అందించిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్,రైతులు**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** మండలంలోని గుండ్లరేవు గ్రామ రైతుల రెవిన్యూ పొలాలకు వెళ్లే దారి సమస్యను పరిష్కరించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో రైతులు స్థానిక తాహశీల్దార్ టి శ్రీనివాస్ కు వినతి పత్రం అందించారు.గుండ్లరేవు గ్రామ రైతులు తమ సమస్యను తహశీల్దార్ కు వివరించారు.గత 30 సంవత్సరాలనుండి తమ రెవెన్యూ భూముల్లోకి వెళ్లడానికి రాంపురం గ్రామం ప్రక్కన డొంక దారి 30 సంవత్సరాల నుండి రెవెన్యూ భూములు, ఆర్ఓఎఫ్ఆర్ సరిహద్దు మధ్యలో పాత డొంక దారిని రైతులకు నడవడానికి అసౌకర్యంగా ఉన్నందున ఆ దారిని రైతులకు అనుకూలంగా వెళ్లెందుకు సరి చేయించాలని రైతులు కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి జాటోత్ కృష్ణ,టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎదులాపురం గోపాలరావు, ఏఐయుకేఎస్ డివిజన్ కార్యదర్శి బానోతు ధర్మ, రైతులు మలకం వెంకటేశ్వర్లు, తెల్లం పాపయ్య, కాలం కోటేశ్వరరావు, ఎలగలే వెంకన్న, తెల్లం రాజేశ్వరరావు, మలకం సతీష్,తెల్ల వెంకటేష్, కృష్ణయ్య, తాటి నరసింహారావు, ఎట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.

# లచ్చాపురంలో రెస్టారెంట్ సుప్రారంభించిన లయన్స్ క్లబ్ అధ్యక్షులు అంకత ఉమామహేశ్వరరావు




**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్)-** మండల పరిధిలోని లచ్చాపురం గ్రామంలో సోమవారం గ్రాండ్ రెస్టారెంట్ ను మండల లయన్ క్లబ్ అధ్యక్షులు అంకత ఉమామహేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనాటి యువకులు రెస్టారెంట్ లలో లభ్యమయ్యే ఫాస్ట్ ఫుడ్‌లకు ప్రియులుగా మారారని ఈ క్రమంలోనే రెస్టారెంట్‌లో కుక్ చేసే వంటకాల కోసం దూర ప్రాంతాలకు వెళ్ళనవసరం లేకుండా ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయడం ఈ ప్రాంత యువకులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఆయన అన్నారు.ఈ దిశలోనే ఈ ప్రాంత ప్రజలకు రుచికరమైన వంటలను అందించి భోజన ప్రియుల ఆకాంక్షను నెరవేర్చాలని రెస్టారెంట్ యజమానులకు తెలిపారు. అంతేకాకుండా ప్రారంభోత్సవాలకు గోల్డెన్ హ్యాండ్ గా పిలవబడే లయన్స్ అధ్యక్షులు అంకత ఉమామహేశ్వరరావు మల్కారం, దమ్మపేట పరిసర ప్రాంతాలలో ఎన్నో ప్రారంభోత్సవాలు నిర్వహించిన ఘనత ఆయనకుంది ప్రారంభోత్సవాలే కాకుండా లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా ప్రజాసేవ కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న అంకత ఉమామహేశ్వరరావు పామాయిల్ సాగులోని మెలకువలను రైతులకు తెలియజేస్తూ పామాయిల్ పంట సాగుకు సహకరిస్తూ రైతు నాయకుడిగా రైతుల అభిమాన నాయకుడిగా ప్రజల అభినందనలు అందుకుంటున్నారు. రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షులు అంకిత మహేశ్వరరావుతోపాటు మండల కాంగ్రెస్ నాయకులు శ్రీరాముల ప్రసాద్, మాజీ సర్పంచ్ కునుశోతు రోప్ సింగ్, ఆళ్ల వెంకటేశ్వరరావు, కొండయ్య, బాలాజీ,బత్తుల నాగబాబు, దాసు కనకయ్య,తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లి అభివృద్ధి పనులపై మంత్రికి వినతి అందజేసిన న్యూ డెమోక్రసీ




**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) -** టేకులపల్లి మండలంలోని పలు గ్రామాలలో వంతెనలు అంతర్గత రోడ్లు తదితర డిమాండ్లపై సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం సోమవారం అందజేసారు.తుమ్మల చలక స్టేజి నుండి తుమ్మల చేలక వరకు, సాయన్నపేట రోడ్డు నిర్మాణం, బేతంపూడి దర్గా నుండి కోటల వరకు, బద్దు తండానుండి తుమ్మల చలక వరకు, బద్దు తండా నుండి స్మశాన వాటిక వరకు, గ్రావెల్ రోడ్డు నిర్మాణం, తదితర అభివృద్ధి పనులపై మంత్రి కి వినతి పత్రంఅందజేశామన్నారు.మండలంలోని వివిధ గ్రామాలలో పేరుక పోయి ఉన్న ,వంతెనలు రోడ్డులను నిర్మాణం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూక్య చిన్ని, నర్సింగ్,చింతా లాలమ్మ, చంద్రు, మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు ,భూక్య అమర్ సింగ్ ,భూక్య చంద్రు ,ఐఎఫ్టియు నాయకులు డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలపై విచారణ చేపట్టాలని మంత్రికి వినతి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** 2024 ఫిబ్రవరిలో జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలో జరిగిన అవినీతి అక్రమాల పై విచారణ జరిపించాలని సోమవారం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని పిఆర్‌టియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి డి. వెంకటేశ్వరరావు, బి. రవిలు టేకులపల్లి మండలం కోయగూడెంలో కలిసి వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో అతిపెద్ద సంఘముగా చెప్పుకుంటున్న ఉపాధ్యాయ సంఘం బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థికి ప్రతిపక్ష బీఆర్ ఎస్ పార్టీ ద్వారా, ఇతర ప్రైవేట్ వ్యక్తుల ద్వారా కోట్లాది రూపాయల డబ్బులు అందాయని అట్టి నగుదును ఎన్నికల్లో విచ్చలవిడిగా పంపిణీ చేశారని, మద్యం సరఫరా చేశారని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో వీటిపై నిఘా వర్గాల ద్వారా విచారణ చేపట్టాలని కోరామన్నారు. అదేవిధంగా గతంలో ఎప్పుడూ కూడా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను ఇంత కలుషితం చేయలేదని ఉపాధ్యాయ వర్గం అంటే అందరికీ ఆదర్శప్రాయంగా ఉండేదని అదేవిధంగా ఎన్నికలు కూడా ఆదర్శప్రాయంగా ఉండాలని చెప్పి ఆ విధమైన ఆదర్శప్రాయమైన ఎన్నికలు నిర్వహించకుండా చేసిన అభ్యర్థుల్ని, సంఘ నాయకత్వంపై తప్పనిసరిగా నిఘా వర్గాల ద్వారా విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి తగు చర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** టిఆర్ఎస్ పార్టీ తొలి మండల అధ్యక్షులు లాకావత్ కృష్ణ రాంబాయమ్మ కుమార్తె పావని వివాహ వేడుకల్లో సోమవారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పాల్గొని నవ వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో చల్లా రమేష్ ఇనపనూరి రాంబాబు, ముత్యాల రాము తదితరులున్నారు.

# ఎలక్ట్రికల్, జనరల్ స్టోర్ ప్రారంభం




**ఆళ్లపల్లి,సూర్య (మేజర్‌న్యూస్) :** మండల కేంద్రంలో ఏ1 ఎలక్ట్రికల్ అండ్ జనరల్ స్టోర్ ఘనంగా ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా ఆయన తల్లి షేక్ మహిరున్నీస పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో అందరు వ్యాపారంలో ఎదగాలని దీవించారు. ఈ కార్యక్రమంలో ఏ 1 ప్రొప్రైటర్ షేక్ ముస్తాక్ హుస్సేన్, వారి కుటుంబ సభ్యులు షేక్ ముక్తార్ హుస్సేన్, జాహెద్, యాసీన్ ,గ్రామ పెద్దలు గౌరిశెట్టి శ్రీనివాసరావు,అబ్బు నాగేశ్వరరావు,అనుమోల వెంకటేశ్వరావు, సిరినోముల వజ్రేశ్వరరావు, కో-ఆపరేటివ్ డైరెక్టర్ సయ్యద్ ఆఫీజ్,మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంతరావు,మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య, సిపిఐ మండల కార్యదర్శి కొమరం హనుమంతరావు, మహమ్మద్ ముక్తియార్ పాషా, సదానందం చారి, బత్తిని సత్యం,గంతోజు శ్రీనివాస్, బాబా, నరేష్, శివ, లేకుండా మల్లేష్,మహమ్మద్ నయీమ్, మహమ్మద్ ఖలీద్,రాంబాబు,సురేందర్,మద్దెల వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ, లాజర్, నాగరాజు,ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## పోరాట యోధుడు సర్వాయి పాపన్న గౌడ్

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** బహుజనులకు రాజ్యాధికారం కోసం పోరాడిన యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ అని పలువురు సోమవారము కొనియాడారు.సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా టేకులపల్లి మండలం లోని బొమ్మనపల్లి గ్రామంలో విగ్రహానికి పూల వేసి నివాళులు అర్పించారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను సాధించేందుకు, ప్రతీ ఒక్కరు ఆయన అడుగు జాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మనపల్లి గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.



## సెప్టెంబర్ 1న జరిగే ధర్నానుజయప్రదం చేయండి

**టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) -** ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల పెనుభూతంగా తయారైన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం సిపిఎస్ ను రద్దు చేయాలని కోరుతూ ,సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం కావున ,పీఆర్టీయూ టీఎస్ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు రవీందర్ సోమవారం ఉపాధ్యాయులకు తెలిపారు. టేకులపల్లి మండలంలోని ముత్యాలంపాడు జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల అధ్యక్షులు మోతిలాల్ , ప్రధాన కార్యదర్శి రమేష్ బాబు, మండల నాయకులు రమణ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## రిమ్స్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** టేకులపల్లి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఎదురుగా రిమ్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను సోమవారం తళ్ళూరి ట్రస్ట్ చైర్మన్ పంచాక్షరయ్య, డాక్టర్ నాగరాజు, డాక్టర్ రవిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.అత్యాధునిక వైద్య పరికరాలు, నిపుణులైన వైద్యులతో ఏజేన్సీ ప్రాంతంలో రిమ్స్ మల్టీ స్పెషాలిటి హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. గిరిజన ప్రాంతంలోని ప్రజలు ఇక్కడ 24గంటల సేవలను ఇల్లందు నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రిమ్స్ హాస్పిటల్లో జనరల్ ఫిజిషియన్, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్, చిన్నపిల్లలు వైద్యులు, ప్రసూతి వైద్యులు అందుబాటులో ఉండి వైద్య సేవాలు అందించానున్నారని తెలిపారు. టేకులపల్లి మండలాల్లోని ప్రజలందరూ రిమ్స్ హాస్పటల్ సదుపాయాలను చదివినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ హాస్పిటల్ డాక్టర్లు డాక్టర్ నరేష్, మౌనిక, శంషాద్ బేగం, హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్లు వినోద్ రైనా, మౌలానా, టేకులపల్లి గ్రామస్తులు బాలాజీ ధారవత్, పూల్సింగ్, రవి, నాగేశ్వరరావు, సురేష్ పాల్గొన్నారు.



## భద్రకాళి ఆలయం వద్ద నూతన ఎలక్ట్రికల్ ఫోల్

**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) -** మండలపరిధిలోని శ్రీనగర్ పంచాయతీ ఇందిరానగర్ భద్రకాళి ఆలయం వద్ద ఉన్న ఎలక్ట్రికల్ ఫోల్ వంగి పోయి వైర్ల ఇండ్ల మీదకు వంగి అక్కడ ఉన్న ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది. ఈ విషయం తెలుసుకున్న శ్రీనగర్ మాజీ తాజా ఎంపీటీసీ కొల్లు పద్మ అక్కడికి వెళ్లి చూసి సమస్యను ఎలక్ట్రికల్ డిఈ కి వివరించారు. వెంటనే స్పందించిన డిఈ నాలుగు రోజుల్లోనే ఫోల్ ఏపించారు. శ్రీనగర్ పంచాయతీ ప్రజలు, యూత్ పిల్లలు మాట్లాడుతూ సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ ఉండి సమస్యలు తీర్చే విధంగా చేసే ఎంపీటీసీ కొల్లు పద్మ, డిఈ లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.



## ఎమ్మెల్యే తెల్లం వెంకటరావును అడ్డుకుంటాం

**లంబాడీల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే తెల్లంను సస్పెండ్ చేయాలి**

**రాష్ట్ర క్యాబినెట్లో లంబాడీలకు చోటు ఇవ్వాలి**

**చంద్రుగొండలో జరగబోయే సభలో ఎమ్మెల్యే తెల్లంను అడ్డుకుంటా**

**ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా ఇంచార్జి మోహన్ నాయక్ హెచ్చరిక**



**చంద్రుగొండ సూర్య(మేజర్ న్యూస్) -** ఈ నెల 21వ తేదీన జరగబోయే సీఎం రేవంత్ రెడ్డి సభకు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు వస్తే అడ్డుకుంటావని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎల్ హెచ్‌పిఎస్ జిల్లా ఇన్చార్జి గుగులోత్ మోహన్ నాయక్ తెలిపారు. మండలంలోని పోకల గూడెం గ్రామ ప్రధాన సెంటర్లో జరిగిన విలేకరుల సమావేశంలో అయిన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముఖ్య కారణం 45 నియోజకవర్గాలలో లంబాడీల ఓటర్లు ప్రముఖ పాత్ర పోషించాయని అలాంటి లంబాడీలపై అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావును కాంగ్రెస్ పార్టీ నుండి ఎందుకు సస్పెండ్ చేయట్లేదని సీఎం రేవంత్ రెడ్డి ని ప్రశ్నించారు? అదేవిధంగా లంబాడీల పై కాంగ్రెస్ పార్టీ వైఖరి పై రేపు జరగబోయే సభలో సీఎం క్లారిటీ ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రముఖ పాత్ర పోషించినటువంటి లంబాడీలకు తమ క్యాబినెట్లో ఎందుకు తీసుకోవట్లేదని తీసుకోలేకపోవడానికి గల కారణాలను కూడా సభ లో స్పష్టత ఇవ్వాలని కోరారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ఒక లంబాడి సామాజిక వర్గంపై దాడి చేస్తా ఉంటే సీఎం రేవంత్ రెడ్డి కి కనిపించట్లేదా అని హెచ్చరించారు. ఈ అంశాలపై స్పష్టత ఇవ్వాలని కోరారు అదేవిధంగా తండాలను గ్రామ పంచాయతీలను- రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని తండాల అభివృద్ధి కి ప్రత్యేకంగా బోర్డును ఏర్పాటు చేయాలని అన్నారు.తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన, కులగణనలో ఎస్‌టి లంబాడి జనాభాను బహిర్గతం చెయ్యాలి అని కోరారు. ఎస్‌టి లు సాగు చేస్తున్నా సీలింగ్,పోడు భూములకు శాశ్వతంగా పూర్తి హక్కులతో అసెంబ్లీ లో చట్టం చేసి పట్టాలు ఇవ్వాలన్నారు. అదే విధంగా రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ద్వారా ఎజెన్సీ ప్రాంతంలో 100% శాతం రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరారు అలాగే ఎస్‌సి , ఎస్‌టి టీ ప్రైడ్ ఇండస్ట్రియల్ అండ్ కామర్స్ అనే పథకం ద్వారా గిరిజన సోదరులకు వివిధ రకాల వాహనాల పై సబ్సిడీ ఇస్తామని చెప్పి, ఇప్పటివరకు సబ్సిడీ విడుదల చెయ్యలేదని, నిలిపి వేసిన సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చెయ్యాలి అని డిమాండ్ చైసారు బంజారా హిల్స్ లోని బంజారా భవన్‌ను వెంటనే బంజారాల కార్యక్రమాలకు ఉచితంగా కేటాయించాలి. కోరారు.

## ఇల్లందులో అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శ్రీకారం









**గజమాలతో ఘనస్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు**

**రూ.11.06కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన**

**ఇందిరమ్మ రాజ్యంలో పనుల నాణ్యతలో రాజీపడేది లేదు**

**ఇల్లందు అభివృద్ధిలో ఎల్లప్పుడూ ముందుంటా**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**ఇల్లందుటౌన్, సూర్య(మేజర్‌న్యూస్) -** రాష్ట్రాభివృద్దే ధ్యేయంగా రేవంత్ సర్కార్ పనిచేస్తోందని అభివృద్ధిలో రాజీపడే ప్రసక్తే లేదని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇల్లందు మండలంలో పలు అభివృద్ధి పనుల నిమిత్తం సోమవారం మంత్రి పొంగులేటి స్థానిక ఎమ్మెల్యే కనకయ్యతో కలిసి ఇల్లందులో విస్తృతంగా పర్యటించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ శ్రేణులు, మహిళామణులు మంత్రికి మంగళహారతుల నడుమ ఘనస్వాగతం పలికారు. ఈ మేరకు ఇల్లందు పట్టణం, మండలంలో రూ 11.06 కోట్లతో అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఇల్లందు మండలంలోని సుభాష్ నగర్ నుండి లలితాపురం వరకు రూ. 3.50 కోట్లతో సెంట్రల్ లైటింగ్, డివైడర్, బీటిరోడ్డు నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. పట్టణంలోని జెకె కాలనిలోని మినీ స్టేడియంలో కాంపౌండ్ వాల్, స్టేడియంకు కావాల్సిన పరికరాల కోసం రూ.1.56 కోట్లతో శంకుస్థాపన చేశారు. అదేవిధంగా మండలంలోని మామిడిగుండాల పంచాయతీ మేడికుంట, మసివాగు గ్రామాల ప్రజలకు గతంలో మంత్రి ఇచ్చిన వాగ్దానం మేరకు మేడికుంట వద్ద రూ.6 కోట్లరూపాయలతో నిర్మించతలపెట్టిన హైలెవల్ వంతెనకు ఎమ్మెల్యే కోరంతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రతిఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడం కోసం రేవంత్ సర్కారు ప్రత్యేకచర్యలు తీసుకోవడం జరుగుతుందని తమ నియోజకవర్గంపై ప్రత్యేకశ్రద్ధ వహించి అభివృద్ధికి సహకరించినందుకు మంత్రికి ఎమ్మెల్యే కోరం కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో కాంట్రాక్టర్లు రాజీపడొద్ధని, భవిష్యత్ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఇందిరమ్మ రాజ్యంలో నాణ్యతలో రాజీపడే ప్రసక్తే లేదని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. అభివృద్ధి పనులను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని, నాణ్యతతో వంతెనను నిర్మించాలని వారు సూచించారు. నాణ్యతలేని బ్రిడ్జిలు ఎట్టి పరిస్థితుల్లో నిర్మించవద్దనీ అటువంటి వాటికి కాంగ్రెస్ ప్రభుత్వంలో స్థానం లేదని మంత్రి తెలిపారు. నియోజవర్గ ప్రజలకు మంచి దృక్పథం కలిగిన ఎమ్మెల్యే కోరం కనకయ్య అండగా వున్నాడని ఇల్లందు అభివృద్ధి విషయం పనుల్లో ఏపనికైనా తాను ముందుంటానని భరోసానిచ్చారు. ప్రజల అవసరాల మేరకు చేయవలసిన రోడ్డునిర్మాణ పనులకు ప్రతిపాదనలు అందించాలని మంత్రి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఆర్డిఓ మధు, ఎమ్మార్వో రవికుమార్, ఎంపీడీవో ధన్సింగ్, ఎంపీఓ చిరంజీవి, డీఎస్పీ చంద్రభాను, సిఐ తాటిపాముల సురేష్, ఎస్సైలు నాగుల్ మీరా, శ్రీనివాసరెడ్డి, సూర్యం, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, పిఎసిఎస్ చైర్మన్ మెట్ల కృష్ణ, పట్టణ, మండలపార్టీ అధ్యక్షులు దొడ్డ డానియల్, పులిసైదులు, మహిళా అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, నాయకులు మడుగు సాంబమూర్తి, చిల్ల శ్రీనివాసరావు, బోళ్ల సూర్యం, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, యదలపల్లి అనసూర్య, పింగళి నరేష్, ఏఐసీసీ జాతీయ కోఆర్డినేటర్ ఖాజా గౌస్ మొయినుద్దీన్, గోచికొండ సత్యనారాయణ, శ్రీదేవి, మాజీ కౌన్సిలర్ పత్తి స్వప్న, మండల మాజీ వైస్ ఎంపీపీ మండల రాము తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- సత్తుపల్లి పి.వి.ఎన్ సింగరేణి కాలనీలో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో బ్రహ్మశ్రీ రవికుమార్ అయ్యగారు ఆధ్వర్యంలో కాళ్లకూరి విరాట్ ఆచార్య బ్రహ్మత్వంలో ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవోపేతంగా , శాస్త్రముక్తంగా నిర్వహించారు. అత్యంత సుందరంగా నిర్మించిన ఆలయంలో వేద మంత్రోశ్చరణలతో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. సోమవారం ప్రతిష్ట సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాల్లో కమిటీ సభ్యులు కాలనీ కుటుంబ సభ్యులు, సింగరేణి అధికారులు, ప్రజా ప్రతినిధులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొని పోచమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు వేదమంత్రాలతో కాలనీలో ఆడపడుచులు, సోదర సోదరీమణులు అందరితో కుంకుమార్చన నిర్వహించారు. పోచమ్మ తల్లి అమ్మవారి విగ్రహ దాత వస్త్రాదుల రామచందర్ కనక తార దంపతులు పోచమ్మ తల్లి అమ్మవారికి నూతన పట్టు వస్త్రాలు సమర్పించారు. కాలనీలో కుటుంబ సభ్యుల బంధుమిత్రులతో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహల్లాద్, ప్రాజెక్ట్ ఇంజనీర్ శ్రీనివాసరావు, సత్తుపల్లి ప్రజా ప్రతినిధుల, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్, బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్, నాగ ప్రకాష్ సీతారామరాజు, ఫిట్ సెక్రటరీలు రామారావు, బాలాజీ, నాగేశ్వరరావు, కోటి, రత్నకుమార్, భాను కమల్, యూనియన్ నాయకులు తిరుమలరావు, నరేందర్, సందీప్, మురళి, సదానం, మున్వర్ ఖాన్, కొప్పుల కుమార్, సాయి ఇతర ముఖ్య నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



లక్ష్మీదేవి పల్లి,సూర్య (మేజర్ న్యూస్)- దొరలు, జమిందా రులు, మొఘలులను ఓడించిన ధీరుడు సర్వాయి పాపన్న అని బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా కారుకొండ గ్రామ సమీప సమీపంలో ఆయన విగ్రహాన్ని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ బహుజనుల ఆత్మగౌరవ పోరాటానికి ఆయన స్ఫూర్తి అని అన్నారు. వృత్తిని అవహేళన చేసి అగౌరవంగా వ్యవహరించిన వారిపై ఆయన తిరుగుబాటు చేశారన్నారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే నిజమైన చరిత్రకారులను వెలుగులోకి తీసుకొస్తామన్నారు. కులవృత్తుల వారికి సాయంగా 'విశ్వకర్మ యోజన' పథకాన్ని ప్రధాని మోదీ తీసుకొస్తున్నారని చెప్పారు. రూ.13వేల కోట్లతో 30లక్షల కుటుంబాలకు ఊతమివ్వనున్నారని బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి వివరించారు. లక్ష్మీదేవపల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ మాట్లాడుతూ తెలంగాణలో కాకతీయుల తర్వాత బహుజన వీరుడు సర్వాయి పాపన్న అని చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పైడిపాటి రవీందర్, గౌడి సంపత్, బాలాజీ నాయక్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# మార్వాడి గో బ్యాక్ - జీరో దందా అరికట్టుదాం

**తెలంగాణ బహుజనుల వ్యాపారలను రక్షించుకుందాం**

**ఇకపై నహీ చాలేగా మర్వాడి నయా దుకాణ్**

**20న రాష్ట్ర స్థాయి మార్వాడి గో బ్యాక్ కార్యచరణ మీటింగ్ విజయవంతం చేయండి**

**మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర ప్రధానకార్యదర్శి మోదుగు జోగా రావు**



చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్) : మండలంలోని రామాంజనేయ గ్రామపంచాయతీ కాలనీలో ముఖ్యనాయకుల సమావేశం మంగళవారం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాదిగ జే.ఏ.సి. రాష్ట్ర ప్రధానకార్యదర్శి మోదుగు జోగారావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన విద్యార్థి ఉద్యమ జే.ఏ.సి.చైర్మన్, తెలంగాణ రాష్ట్ర తొలి యస్.సి.కార్పొరేషన్ చైర్మన్, యస్.సి.వర్గీకరణసాధన జే.ఏ.సి. చైర్మన్ డా.పిడమర్తి రవి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో వ్యాపారం చేస్తూ జీరో దందా చేస్తున్న, ఆన్ లైన్ బిల్లులు ఇవ్వని,జి.యస్.టి.కట్టని, మరి ముఖ్యంగా తెలంగాణ నిరుద్యోగులకు కనీసం స్వీపర్ గా పెట్టుకోని, తెలంగాణలో బి.సి.లు చేస్తున్న చిన్న వ్యాపారలు లేకుండా చేస్తున్న, మా ఆర్య వైశ్యులు వ్యాపారాన్ని గండి కొట్టి, నాన్యతలేని వస్తువులు అమ్ముతూ, తెలంగాణ సంపదను గుజరాత్ కు తరలించ పోతున్న మర్వాడి, రాజస్తాన్ వ్యాపారం గో బ్యాక్ నినాదంతో, ఇక పై కొత్తగా షాప్ పీట్టి వ్యాపారం చేయవద్దని ఈ నెల 20న హైదరాబాద్‌లోని బషీర్ బాగ్‌లోని ప్రెస్‌క్లబ్‌లో జరుగు రాష్ట్ర స్థాయి కార్యాచరణ మీటింగ్ కు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోరుకునే మేధావులు, సహచర ఉద్యమనాయకులు, నిరుద్యోగులు, విద్యార్థులు, మాదిగ జే.ఏ.సి. నాయకులు అధిక సంఖ్యలో పాలుగొని విజయవంతం చేయాలని మోదుగు జోగారావు పిలుపునిచ్చినారు.మార్వాడీలు, రాజస్తాన్ వ్యాపాలు తెలంగాణ భాష తెలుగు మాట్లాడాలని ఈ సందర్బంగా కోరారు.

# ఐకమత్యంతో శాంతియుతంగా గణపతి నవరాత్రులు ఘనంగా నిర్వహించండి

**లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్**



లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - ఐకమత్యంతో శాంతియుతంగా గణపతి నవరాత్రులు ఘనంగా నిర్వహించాలని శ్రీనగర్ కాలనీ మాజీ ఉపసర్పంచ్, లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్ పేర్కొన్నారు. సోమవారం మండలపరిధిలోని శ్రీనగర్ కాలనీలో జరిగిన గణపతి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మండప నిర్మాణానికి జరిగిన కర్ర ప్రతిష్ఠ పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అయన పాల్గొని మాట్లాడారు.ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం మహిళలు ఉత్సవ కమిటీగా ఏర్పడి నియమనిష్ఠలతో పూజలు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సురేష్, సుబ్బారావు, రాంబాబు, కనకరాజు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్రమంతటా విస్తారంగా వర్షాలు

**విద్యుత్ వినియోగదారులు జాగ్రత్తలు పాటించాలి**

లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)- బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణి ప్రభావంతో రాష్ట్రమంతటా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వర్షాలకు సంబంధించి విద్యుత్ వినియోగదారులు, రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ గొట్టిముక్కుల మహేందర్ సోమవారం ఒక ప్రకటనలో పలు సూచనలు తెలియజేసారు.తడి బట్టలు, తడి చేతులతో విద్యుత్ తీగలు, స్విచ్‌లను తాకవద్దని, తడిగా ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్-ఫార్మర్లు, ఎలక్ట్రిక్ తీగలు, ఇతర పరికరాలను ముట్టుకోవద్దన్నారు. తడి చేతులతో ఎలక్ట్రిక్ స్విచ్ ఆన్, ఆఫ్ చేయవద్దని, ఇళ్లలో తడి నేలపై ఎలక్ట్రిక్ తీగలు, పరికరాలు పడకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఇండ్లలో బట్టలు ఆరవేసే జి.ఐ దండెము/వైర్ల వలన విద్యుత్ వైర్ల లో ఇన్సులేషన్ సరిగ్గా లేకపోవడం వలన దండెములకు విద్యుత్ సరఫరా అయ్యి షాక్ గురయ్యే ప్రమాదం ఉందని, కనుక ప్లాస్టిక్ దండెములను ఉపయోగించాలని, తద్వారా విద్యుత్ ప్రసారం కాకుండా విద్యుత్ ప్రమాదాలను నియంత్రించవచ్చన్నారు.వర్షంలో తెగి పడిన తీగలు, చెట్లపై పడివున్నా, వాహనాలపై పడివున్నా దగ్గరగా వెళ్లవద్దని, ఇళ్లలో ఎలక్ట్రిక్ పరికరాలు వాడిన తర్వాత స్విచ్ ఆఫ్ చేయడం అలవాటు చేసుకోవాలన్నారు.వర్షపు నీటితో నిండిన ప్రదేశాల్లో, పొలాల్లో, రోడ్లలో ఉన్న ఎలక్ట్రిక్ లైన్ల దగ్గర తిరగవద్దని, పిల్లలు ఎలక్ట్రిక్ స్తంభాలు, ట్రాన్స్-ఫార్మర్ల దగ్గర ఆడకూడదని సూచించారు.ఇంటిలోకి వచ్చే లైన్ సరిగ్గా ఉన్నాయో లేదో తనిఖీ చేసుకోవాలని, ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగి పడివుంటే, వాటిని తాకవద్దన్నారు. అలాగే ఇంటి ముందు రేకులకు కూడా విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉందని వివరించారు.కనుక స్తంభం నుండి విద్యుత్ సరఫరా అయ్యే వైర్లను ఎట్టి పరిస్థితుల్లో దండెంలకు, రేకులకు తగలకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు.ఇంటి వైరింగ్ కు సరైన ఎర్తింగ్ చేయండి మరియు నాణ్యమైన ప్లగ్గులు, సెల్ ఫోన్ చార్జర్లను ఉపయోగించండి. వ్యవసాయ మోటార్లకు, గృహాలలో నాణ్యత గల, అతుకులు లేని సర్వీసు వైరును మాత్రమే ఉప యోగించండి.సెల్ ఫోన్ ఛార్జింగ్ పెట్టి తడి చేతులతో తాకి మాట్లాడం వలన షాక్ కు గురై చనిపోతున్నారు. దయచేసి చార్జింగ్ బంద్ చేసి మాట్లాడవలసిందిగా వినియోగదారులను కోరడమైనది. ఎవరికైనా పొరపాటున కరెంట్ షాక్ సంభవిస్తే దగ్గరలోని వ్యక్తులు షాక్ కు గురైన వ్యక్తిని రక్షించాలన్న ఆతృతతో ప్రమాదం సంభవించిన వ్యక్తిని ముట్టుకోరాదు. షాక్ కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని (కర్ర, ప్లాస్టిక్ లాంటి) వస్తువులను వాడడమే సరియైన పరిష్కారం.రైతులు, వినియోగదారులు కరెంట్ పనులను సొంతంగా చేసుకోకూడదని, అర్హత కలిగిన ఎలెక్ట్రిషియన్ తో పనులు చేసుకోగలని విజ్ఞప్తి చేస్తున్నారు. కంటికి కనపడని విద్యుత్ పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. ప్రతి వైర్లలో కరెంట్ ప్రసారం అవుతుందన్న అవగాహనతో మెలగాలని అన్నారు.తెగి పడిన తీగలు, పరికరాలు కనిపిస్తే ,ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన ఎన్పీడీసీఎల్ టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సంప్రదించాలని కోరారు.

# ఆలయ పునర్నిర్మాణానికి భక్తులు దాతలు సహకరించండి- బండారి





కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్) - శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి, శ్రీపార్వతీదేవి అమ్మవారు దేవాలయ పునః నిర్మాణానికి భక్తులు తమ శక్తి కొలది, ధన, వస్తు రూపేనా విరాళాలు,సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని తాజా మాజీ కౌన్సిలర్ బండారి రుక్మాంగదర్ భక్తులను కోరారు. సోమవారం పాండురంగ భజన మందిరంలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి, శ్రీ పార్వతి దేవి అమ్మవార్ల ఉపాలయాల పునః నిర్మాణం కార్యక్రమంలో బండారి పాల్గొన్నారు. ఉదయం భూమి పూజ, వాస్తు హోమాం, శంకుస్థాపన, పూర్ణాహుతి కార్యక్రమం యజుర్వేద పండితులు శ్రీ ఫణికుమార్ శర్మ వారి శిష్య బృందం చే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈవో సులోచన, వికాస తరంగిణి కోఆర్డినేటర్ గుంటూరు రమాదేవి, దాతలు,దేవాలయ అర్చకులు శ్రీ వేదుల శ్రీరామచంద్రమూర్తి శ్రీ శ్రీరంగం వెంకటరమచార్యులు, అర్చకులు, సిబ్బంది, దాతలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు.

## అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు.. ప్రయాణికులకు తప్పిన పెను ప్రమాదం..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** అశ్వరావుపేట నుండి సత్తుపల్లి వెళ్లే మార్గ మధ్యలో మందలపల్లి సమీపంలో ఉన్న కొత్త చెరువు వద్ద సత్తుపల్లి వెళుతున్న ఆర్టీసీ బస్సు ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న తోటలోకి దూసుకుపోయింది. డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో బస్సులో ఉన్న ప్రయాణికులకు పెను ప్రమాదం తప్పింది. బస్సు అదుపు తప్పడంతో ప్రయాణికులు ఒక్కసారిగా పెద్దగా కేకలు వేస్తూ బస్సులోని ఎమర్జెన్సీ డోర్ దగ్గర నుండి బయటకు వచ్చారు. బస్సు అదుపు తప్పిన వెంటనే డ్రైవర్ అప్రమత్తం అవ్వడంతో చాకచక్యంగా బస్సులో ఉన్న ప్రయాణికులకు ఎ టువంటి ప్రమాదం జరగకుండా కాపాడటం పట్ల ప్రయాణికులు డ్రైవర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో పార్కల గండి ఏహెచ్ఎస్‌లో ఇన్స్పైర్ ఇగ్ నైట్ కార్యక్రమం





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)–** నియోజకవర్గంలోని ఆశ్రమ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థిని విద్యార్థుల కోసం స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ ప్రత్యేక చొరవతో ఇన్స్పైర్ యిగ్ నైట్ ఫౌండేషన్ ద్వారా పిల్లలకు విద్యతోపాటు సామాజిక స్పృహ కలిగించే దిశలో నిర్వహించే కార్యక్రమం మండల పరిధిలోని పార్కల గండి ఏహెచ్ఎస్ పాఠశాలలో సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఏటీడీవో చంద్రమోహన్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు మేధస్సును పెంచే దిశలో ఏర్పాటుచేసిన ఇన్స్పైర్ యిగ్ నైట్ కార్యక్రమాన్ని విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. విద్యార్థులు అన్ని రంగాలలో సామర్థ్యాన్ని పెంచుకునే మెలుకులను నేర్పించే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ సంపూర్ణ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి – ఎస్.జె.కె. అహ్మద్

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –** దేశ స్వాతంత్రం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ త్యాగస్ఫూర్తి, ధైర్యసాహసాలు, ఆయన సంపూర్ణ జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. 1945 ఆగస్టు 18న నేతాజీ ప్రయాణించిన యుద్ధవిమానము కూలి సుభాష్ చంద్రబోస్ అదృశ్యమైన రోజు సందర్భంగా, సోమవారం పాల్వంచలోని నేతాజీ యువజన సంఘం కార్యాలయంలో నేతాజీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్.జె.కె. అహ్మద్ మాట్లాడుతూ ఆజాద్ హింద్ ఫౌజ్, ఫార్వర్డ్ బ్లాక్‌లను స్థాపించి భారతదేశ ప్రజలలో స్వాతంత్ర పోరాట స్ఫూర్తిని నింపిన గొప్ప స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. తన జీవితాన్ని త్యాగం చేసిన నేతాజీ సంపూర్ణ జీవిత చరిత్ర భారతదేశంలోని ప్రతి విద్యార్థి అధ్యయనం చేసి స్ఫూర్తిని పొందే విధంగా పాఠ్యాంశాల్లో చేర్చాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. నేతాజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రజలు సమైక్యత, జాతీయ శ్రేయస్సు, అభివృద్ధికి పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. నేతాజీ మరణంపై విభిన్న కథనాలు ఉన్నాయే తప్ప, ఆయన అంతిమ గడియల గురించి సరైన ఆధారాలు చరిత్ర తెలుసుకోలేకపోయిందన్నారు. గతంలో ప్రభుత్వాలు ఎన్నో కమిషన్లు ఏర్పాటు చేసినా, నేతాజీ అంతిమ గడియల మిస్టరీ తేల్చకపోవడం శోచనీయమన్నారు. తక్షణమే ప్రధాని మోదీ హయాంలో నూతన కమిషన్ ఏర్పాటు చేసి నేతాజీ అంతిమ గడియలపై సమగ్ర దర్యాప్తు చేయాలని కోరారు. ఇదే విషయమై నేతాజీ యువజన సంఘం గతంలోనూ అనేకమార్లు ప్రధాని మోదీ, కేంద్ర రక్షణ శాఖ మంత్రి, కేంద్ర హోంశాఖ మంత్రి, రాష్ట్రపతి భవన్, చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియాలకు లేఖలు పంపినట్లు గుర్తు చేశారు. నేతాజీ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలంటూ నేతాజీ యువజన సంఘం రాష్ట్రపతి భవన్ కు చేసిన వినతికి స్పందించి రాష్ట్రపతి భవన్ 'గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, డిపార్ట్‌మెంట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్' కు ప్రతిపాదన పంపినా ఇప్పటివరకు కార్యాచరణకు నోచుకోకపోవడం శోచనీయమని తెలిపారు.

# ఈ నెల 22 ఛలో ప్రజా భవన్

### సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వద్ద విస్తృత ప్రచారాన్ని చేస్తున్న జేఏసీ నాయకులు




**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న 36 వేల మంది కాంట్రాక్టు కార్మికుల జీవితాలతో చెలగాట మాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం వెంటనే కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంచాలని వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 22న చలో ప్రజా భవన్ పోస్టర్ ఆవిష్కరణ చేసారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కాంట్రాక్టు కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సింగరేణి అడ్డాలలో పని ప్రాంతాలలో కార్మికుల వద్ద విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. గత అనేక సంవత్సరాల నుండి కల్లబొల్లి మాటలు చెబుతూ కాంటాక్ట్ కార్మికులకు అన్యాయం చేస్తున్న పద్ధతిని వ్యతిరేకిస్తూ కాంట్రాక్టు కార్మికులకు వెంటనే కనీస వేతనం రూ 26వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 22 ని అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. కనీస వేతనాల అమలు సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ బుట్ట దాఖలు చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ పట్టనట్టుగా వివరిస్తున్నారని విమర్శించారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులు చేస్తున్న శ్రమ వల్లనే సింగరేణి సంస్థ రక్షించబడుతుందని అభివృద్ధి బాటలో నడుస్తుందని పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఉండమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కే బ్రహ్మచారి , కరుణాకర్, మల్లెల రామనాథం, భూక్యా రమేష్, అజయ్ , గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ విద్యను అంగన్వాడి కేంద్రాలకే అప్పగించాలి





### ఐసిడిఎస్‌ను బలోపేతం చేయాలి

### పోసన్ ట్రాకర్ యాప్ లో పేస్ క్యాప్చర్ ఎఫ్ఆర్ఏస్ విధానాన్ని రద్దు చేయాలి

### సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి జిల్లా అంగన్వాడి జిల్లా కార్యదర్శి జి పద్మ

### కలెక్టర్ కార్యాలయం ముందు వర్షంలో అంగన్వాడీల భారీ ధర్నా

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్) –** ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాలకే అప్పగించాలని, విద్యాబోధన బాధ్యతను అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కు ఇవ్వాలని, ఐసిడిఎస్ ను బలోపేతం చేయాలని .పోసన్ ట్రాకర్ యాప్ లో పేస్ క్యాప్చర్ యాప్ ను రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మచారి తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి జి పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం ముందు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ డి డబ్ల్యు ఓ స్వర్ణలతలేలిన కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పడం జరిగింది అంగన్వాడి జిల్లా అధ్యక్షులు ఈసం వెంకటమ్మ అధ్యక్షతన జరిగిన సభలో సీఐటీయూ అధ్యక్షులు బ్రహ్మచారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ను, విద్యారంగాన్ని నిర్వీర్యం చేయడం కోసం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చిందని దీనివల్ల రాబోయే కాలంలో అంగన్వాడీ వ్యవస్థ క్రమేణ రద్దు అవుతుందని వారు తెలిపారు. ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ, ఇంగ్లీష్ మీడియం విద్య పేరుతో ఐదు సంవత్సరాల లోపు పిల్లలను విద్యాశాఖకు అప్పగించడం సబబు కాదని, విద్యాబోధన బాధ్యతను అంగన్వాడీలకు మాత్రమే ఇవ్వాలని వారు కోరారు. ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు విద్య తోపాటు, పౌష్టికాహారాన్ని అందిస్తూ మానసిక, శారీరక అభివృద్ధికి గత 50 సంవత్సరాలుగా పాటుపడుతున్న అంగన్వాడి వ్యవస్థను నిర్వీర్యం చేయడం కోసం ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఈ విధానాన్ని తక్షణం మార్చుకొని అంగన్వాడీలకే అదనపు వేతనం చెల్లించి, పీఎం శ్రీ, ప్రైమరీ స్కూల్లో బాధ్యతను వారికి అప్పగించాలని కోరారు. అలాగే బిఎల్ఓ తదితర అదనపు పనులను అప్పగించడం మానివేసి విద్యాబోధన మాత్రమే వారికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ శాఖకు ప్రభుత్వ నిధులను పెంచి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. 2జి సెల్ ఫోన్లు ఇచ్చి యాప్ లన్ని అందులో చేయమనడం అధికారులు బెదిరించడం సరినది కదనీ అన్నారు పోసన్ ట్రాకర్ పేస్ క్యాప్చర్ ( ఎఫ్ ఆర్ఎస్ ) యాప్ ను రద్దుచేయాలన్నారు. నాణ్యానాతతో కూడిన 5జీ ఫోన్లు ఇవ్వాలని నెట్ సౌకర్యం ట్యాబులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కె సత్య, అంగన్వాడి జిల్లా నాయకులు విజయ, శీలా, కళావతి, మరియా, రాధకుమారీ, భానుశ్రీ, కృష్ణవేణి, హేమలత, సారమ్మ, పాతిమా,శైలజ, సావిత్రి, వీరభద్రమ్మ, పాల్గొన్నారు.

## టేకులపల్లి అభివృద్ధి పనులపై మంత్రికి వినతి అందజేసిన న్యూ డెమోక్రసీ



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) –** టేకులపల్లి మండలంలోని పలు గ్రామాలలో వంతెనలు అంతర్గత రోడ్లు తదితర డిమాండ్లపై సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం సోమవారం అందజేసారు. తుమ్మల చలక స్టేజి నుండి తుమ్మల చేలక వరకు, సాయన్నపేట రోడ్డు నిర్మాణం, బేతంపూడి దర్గా నుండి కోటల వరకు, బద్దు తండానుండి తుమ్మల చలక వరకు, బద్దు తండా నుండి స్మశాన వాటిక వరకు, గ్రావెల్ రోడ్డు నిర్మాణం, తదితర అభివృద్ధి పనులపై మంత్రి కి వినతి పత్రంఅందజేశామన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో పేరుక పోయి ఉన్న ,వంతెనలు రోడ్డులను నిర్మాణం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూక్య చిన్ని, నర్సింగ్,చింతా లాలమ్మ, చంద్రు, మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు ,భూక్య అమర్ సింగ్ ,భూక్య చంద్రు ,ఐఎఫ్టియు నాయకులు డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పేరేపల్లి డబల్ బెడ్ రూమ్ ముంపుకు శాశ్వత పరిష్కారం చూపాలి

**-హామీలే తప్ప కనిపించని పరిష్కారం- సీపీఎం నేత కొండబోయిన నాగేశ్వరరావు**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఆగష్టు 18)కారేపల్లి మండలం పేరేపల్లి డబల్ బెడ్ రూమ్ వాసులను వరద ముంపు నుంచి కాపాడటానికి ప్రభుత్వ శాశ్వత పరిష్కారం చూపాలని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరావు డిమాండ్ చేశారు. సోమవారం పేరేపల్లి లో వరద ముంపుకు గురైన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రతి ఏడాది వర్షాకాలంలో వరదొచ్చినప్పుడల్లా కాలనీ వాసులకు తిప్పలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వరదలు వచ్చినప్పుడల్లా తాత్కాలిక పునారావాసం తప్ప శాశ్వత పరిష్కారం చూపటం లేదన్నారు. డబల్ బెడ్ రూమ్ ప్రాంతంలో బుగ్గ వాగు ముంపు నుంచి రక్షణ కు రక్షణ గోడ కడతామని ప్రజా ప్రతినిధులు ఇచ్చిన హామీలు అమలుకు చిత్త శుద్ధిగా పనిచేయటం లేదన్నారు. పేరేపల్లి- మాదారం మధ్య బుగ్గ వాగు పై హైలెవెల్ వంతెన నిర్మించకపోవటంతో ప్రధాన రహదారిపై రాకపోకలు నిలిచిపోయి ఆ ప్రాంత ప్రజలు అవస్థలు పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కంటితుడుపుగా ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు హడావుడి పర్యటనలు చేసి హామీలు ఇవ్వటం కాదని పరిష్కానికి నిధులు కేటాయించి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# సుభాష్ చంద్రబోస్ పోరాట స్ఫూర్తి ని కొనసాగించాలి


**-బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

నేతాజీ సుభాష్ చంద్రబోస్ చూపిన పోరాట మార్గం ను కొనసాగించాలని బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపునిచ్చారు. మండలం లోని చెరువుమాధారంలో చంద్రబోస్ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఆయన విగ్రహం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశ స్వాతంత్ర కోసం భోస్ చేసిన పోరాట స్ఫూర్తి నేటి తరంకు ఆదర్శమని పేర్కొన్నారు .దేశ నికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, రామకృష్ణ,కొండా హర్షవర్ధన్,దేశబోయిన వేణుబాబు, మూడు రమేష్,సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఎంపీడీఓ యర్రయ్య కు ఘన సన్మానం




**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

స్థానిక ఎంపీడీఓ యం.యర్రయ్య జిల్లా ఉత్తమ ఎంపీడీఓ అధికారిగా అవార్డు అందుకున్న సందర్భంగా పలువురు ఘనంగా సన్మానించారు.మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆయన కు ఘన సన్మానం చేశారు. మోటాపురం సొసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ...మండలం ను అన్ని రంగాలలో ఆదర్శంగా పాలన సాగించేలా చర్యలు తీసుకోవటం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఇలాంటి అవార్డులు మరెన్నో అందుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బెల్లం శ్రీనివాసరావు,రావెళ్ల కృష్ణారావు చావా కృష్ణమూర్తి,భాగం ప్రభాకర్రావు,భాగం హనుమంతరావు, గుగులోత్ చంటి,భూక్యా లక్ష్మణ్,టీడీపీ నాయకులు భాగం మురళీ తదితరులు పాల్గొన్నారు.గ్రీవెన్స్ లో ఎంపీడీఓ ను ఘనంగా సన్మానించారు.తహసిల్దార్..వి.వెంకటేశ్వర్లు మండల విద్యాశాఖ అధికారి.బి. చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన ఏవో

**-అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం**

**-మండల వ్యవసాయ అధికారి ఎం.రాధ**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారి.ఎం. రాధ.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రాజారాంపేట పిఏసిఎస్ లో ఏవో సమక్షంలోనే రైతులకు యూరియా పంపిణీ చేయడం జరిగింది. అనంతరం పలు రిజిస్టర్ ను తనిఖీ చేసి సక్రమంగా నిర్వహించాలని సిబ్బంది కి ఆదేశించారు.ప్రతిరోజు స్టాక్ బోర్డు ప్లేట్ ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రైతులు అవసరం మేరకు యూరియాను ఉపయోగించాలని సూచించారు.ఎక్కువ మోతాదులు వినియోగిస్తే భూసారం తగ్గిపోయి పంట దిగుబడి తగ్గుతుందని రైతులకు వివరించారు. మండలంలో వివిధ పిఏసిఎస్ లలో యూరియా పంపిణీ జరిగింది.నేలకొండపల్లి, పైనంపల్లి,బోదులబండ, మంగాపురం తండాలో ఏఈఓ లు అరవింద్, భవాని,అవినాష్,శ్రీకాంత్ ఆధ్వర్యంలో యూరియా పంపిణీ చేయడం జరిగిందని వెల్లడించారు.

# నీటిని స్వచ్ఛతను పరిశీలించిన డిఈ జయలక్ష్మి



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

పెనుబల్లి మండలం లోని పలు గ్రామాలలో నీటి స్వచ్ఛతను ఆర్ డబ్ల్యు యస్ డిఈ జయలక్ష్మి, పరిశీలించారు. సిబ్బంది ద్వారా వాన కాల సీజన్ లో మిషన్ భగీరథ ద్వారా గ్రామాలలో సరఫరా అవుతున్న మంచినీటి శాంపిల్ సేకరించి నీటి నాణ్యతను పరిశీలించారని ఆమె తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో పదిలో మండల ప్రథమ ర్యాంకు సాధించిన

**-విద్యార్థిని గ్రేషిత కు నగదు ప్రోత్సాహకం అందజేత**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతిలో మండల ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థిని ను ప్రత్యేకంగా అభినందించారు.మండల పరిషత్ కార్యాలయం లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో నగదు ప్రోత్సాహకం ను అందించారు.మండల విద్యాశాఖాధికారి బీ. చలపతిరావు తల్లి బాలిన శాంతమ్మ జ్ఞాపకార్థం ప్రతీ ఏటా మండల స్థాయిలో ర్యాంకు సాధించిన వారికి ప్రోత్సాహకం అందిస్తారు. ఈ ఏడాది మండల ప్రథమ ర్యాంకు సాధించిన గురుకుల పాఠశాల విద్యార్థిని గ్రేషిత కు రూ.10,116 నగదు ప్రోత్సాహకం ను అందించారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ యం.యర్రయ్య, తహశీల్దార్.వి.వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయాధికారి యం.రాధ,సీఆర్పీలు ప్రసాద్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


# సర్దార్ పాపన్న సేవలు మరవలేనివి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

సర్దార్ సర్వాయి పాపన్న సేవలు మరవలేనివి అని పలువురు కొనియాడారు. మండలం లోని పైనంపల్లి, బోదులబండ, నేలకొండపల్లి, సింగారెడ్డిపాలెం తదితర గ్రామాలలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమం ను నిర్వహించారు.బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, రామకృష్ణ,కొండా హర్షవర్ధన్,దేశబోయిన వేణుబాబు,మూడు రమేష్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాసాని నాగేశ్వరరావు, ఈదయ్య,కడియాల నరేష్,మాదాసు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ మందిరానికి మైక్ సెట్, ఆంప్లిఫైర్ వితరణ



**ఖమ్మం ,సూర్య (మేజర్ న్యూస్):**

నగరంలోని శ్రీ శ్రీ సర్కిల్ నందు గల టేకులపల్లి శ్రీ భక్త ఆంజనేయ స్వామిప్రాంగణం నందు గల శ్రీకృష్ణ మందిరానికి పొదిల రాజలింగేశ్వర రావు కల్పన వారి తల్లిదండ్రులు పొదిల( బంజర )బిక్షమయ్య సుభద్ర జ్ఞాపకార్థం 25000/ రూపాయల విలువ చేసే బౌజా మైక్ సెట్, ఆంప్లిఫైర్ ను దేవాలయం కు ఇప్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పొదిల రాజలింగేశ్వరరావు జాతీయ కన్జ్యూమర్ రైట్స్ ఖమ్మం జిల్లా వైస్ చైర్మన్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని ఆ స్వామివారి ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆయన కోరారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు రాజలింగేశ్వర రావు ని ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమం లో వాకదాని శ్రీహరి, పొదిల చిన్న పాపారావు,కుర్రి వెంకటస్వామి, పొదిల కన్నయ్య,తంగేళ్ల ఉపేందర్, చిలకల శివ,ఎరదేశి శ్రీను, గోరింకల కృష్ణ,వాకదాని శ్రీనివాసరావు,టేకులపల్లి గ్రామ పెద్దలు కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఖమ్మం జిల్లాలో యూరియా కొరత లేదు... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**-గతం కంటే అధికంగా 3250 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా**

**-ప్రస్తుత అవసరాలకు మాత్రమే రైతులు యూరియా కొనుగోలు చేయాలి, -15 రోజులకు ఒకసారి 2 దఫాలుగా యూరియా చల్లితే మెరుగైన ఫలితాలు**

**-యూరియా సరఫరాపై టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జిల్లాలో సమృద్ధిగా యూరియా అందుబాటులో ఉందని, గత సంవత్సరం కంటే నేటికీ 3250 మెట్రిక్ టన్నుల యూరియా అదనంగా రైతులకు సరఫరా చేసామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లోని తన ఛాంబర్ నుండి టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో యూరియా లభ్యత, సరఫరాపై సంబంధిత జిల్లా, మండల వ్యవసాయ అధికారులు, ఏఈఓలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్ అధికారులు, పోలీస్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రస్తుతం 2700 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని అన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా యూరియా కొరత లేదని, రైతులు అనవసరంగా గందరగోళానికి గురి కావద్దని అన్నారు. రైతులు ప్రస్తుత అవసరాలకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని అన్నారు. ఎకరం భూమికి బస్తా యూరియా వేయాల్సి వస్తే ఒకేసారి వేయకుండా 15 రోజులలో 2 దఫాలుగా యూరియా చల్లడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని, దీనిపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల నుంచి రైతుల అవసరం మేరకు మాత్రమే యూరియాను అమ్మేలా చూడాలని అన్నారు. కల్లూరు, తల్లాడ ప్రాంతంలో మరింత మానిటరింగ్ అవసరమని అన్నారు. ఏ.ఈ.ఓ లతో సమన్వయం చేసుకుంటూ లైన్లు లేకుండా సజావుగా యూరియా అమ్మాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు తన పరిధిలో రైతులు ఒకేసారి రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు చెప్పులు లైన్ లో పెడ్తున్నారు అనే పరిస్థితి ఉంటే సంబంధిత సొసైటీ అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని, రైతులు నిర్దేశించిన టైంలో వచ్చి 10 నుంచి 15 నిమిషాలలో యూరియా తీసుకొని వెళ్లేలా



ఉండాలని అన్నారు. యూరియాను అధికంగా కొంటున్న, తరచుగా కొంటున్న వారిని గుర్తించాలని అన్నారు. సన్న, చిన్నకారు రైతులకు యూరియా బ్యాగుల సరఫరాను ప్రాధాన్యతగా చర్యలు తీసుకోవాలని అన్నారు. యూరియా డైవర్ట్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి రోజు యూరియా స్టాక్ వివరాలు అందరికి తెలియజేయాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఒక చోట అధిక సంఖ్యలో రైతులు యూరియా కోసం వస్తే ఇతర ప్రాంతాల నుంచి స్టాక్ తీసుకుని వచ్చి పంపిణీ చేయాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ రైతులు ధర్నా చేయాల్సిన అవసరం లేదని అన్నారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా సేల్ పెంచాలని అన్నారు. యూరియా అందుబాటులో ఉన్న కొంత మంది కావాలని తప్పుడు ప్రచారాలు చేసి రైతులతో ధర్నా చేయించాలని చూస్తున్నారని, అవసరం ఉన్న చోట స్టాక్ కేటాయించి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య,జిల్లా సహకార అధికారి గంగాధర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి- మాజీ ఎంపీ నామ



**కల్లూరు ఆగస్ట్18(సూర్య న్యూస్):**
రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. మలేరియా, డెంగ్యూ, వైరల్ ఫీవర్, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు విస్తరించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. అధికారులు తక్షణమే ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. వర్షాల కారణంగా రోడ్లపై నీరు నిల్వ ఉండటం, కాలువలు పొంగిపోవడం జరుగుతున్నందున ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలో తగిన శానిటేషన్ చర్యలు చేపట్టాలని, డ్రైనేజీలు శుభ్రపరచడం, చెత్త పారవేయడం, బ్లీచింగ్ చల్లడం వంటి కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఆయన కోరారు. ప్రజలకు వైద్య సదుపాయాలు సకాలంలో అందించడానికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు ఎక్కువగా ప్రభావితమయ్యే అవకాశం ఉన్నందున వీరిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కూడా నామ ప్రభుత్వాన్ని కోరారు.

**ఆశ్రమ పాఠశాలలో విద్యార్థునుల అస్వస్థత**

ఇటీవల కల్లూరు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థునులు వరుసగా అస్వస్థతకు గురవుతున్న సంఘటనపై నామ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థునులు ఆరోగ్యంగా ఉండేలా పాఠశాలల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని, తాగునీరు, భోజనం విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన సూచించారు. ప్రభుత్వం తక్షణమే సమగ్ర విచారణ జరిపి, నిర్లక్ష్యం ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి....


**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పని చేసే అన్ని శాఖల సిబ్బందికి ఫేస్ రికగ్నిషన్ సిస్టం ద్వారా హాజరు నమోదు చేయాలని, అందరూ సమయపాలన పాటించాలని, దీనిని డిఆర్ఓ, కలెక్టరేట్ ఏఓ స్థాయిలో రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని అన్నారు. జనవరి ఒకటి నుండి ఇప్పటి వరకు మున్సిపల్ కార్పొరేషన్ వద్ద 37, జిల్లా విద్యా శాఖ అధికారి వద్ద 28, సర్వే ల్యాండ్ రికార్డ్స్ 26, ఎన్.పి.డి.సి.ఎల్ 22, జి.జి.హెచ్. 17, వైద్య ఆరోగ్య శాఖ 8, పంచాయతీ రాజ్ శాఖ వద్ద 7 జిల్లా ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, వీటితో పాటు సి.ఎం. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను జిల్లా అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. మన కార్యాలయాలకు ప్రజా ప్రతినిధులు పంపే ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా సమాధానం అందించాలని, మన పరిధిలో పని వెంటనే పూర్తి చేయాలని, మనం చేయలేని పక్షంలో దానికి గల కారణాలను, నిబంధనల వివరాలను తెలుపుతూ లేఖ రాయాలని కలెక్టర్ సూచించారు. వార్తా పత్రికలో ప్రచురితమయ్యే వ్యతిరేక వార్తలపై క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యల వివరాలు అందించాలని అన్నారు. ఖమ్మం రూరల్ మండలం మంగళగూడెం గ్రామానికి చెందిన కొప్పుల బుచ్చమ్మ తన భర్త నుండి వారసత్వంగా సంక్రమించిన భూమి తన పేరు మీద రెవెన్యూ రికార్డులలో నమోదు చేయడానికి తన కుమార్తెలు అడ్డుపడుతూ, వృద్ధాప్యంలో ఉన్న తనను ఇబ్బంది పెడుతున్నారని చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఖమ్మం నగరానికి చెందిన జోగుపర్తి వెంకమ్మ తన ఇద్దరు కుమారులపై గతంలో ఫిర్యాదు చేశానని, కలెక్టర్, ఫిబ్రవరి 2025 లో జారీ చేసిన ఆర్డర్ ను తన కుమారులు పాటించడం లేదని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ, సీనియర్ సిటిజన్ సంరక్షణ చట్టం ప్రకారం కలెక్టర్ జారీ చేసిన అవార్డు అమలు జరిగేలా చూడాలని ఆదేశించారు. నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్ సేవక్ (ఎన్.యూ.జే.డి.ఎస్.) ఖమ్మం డివిజన్ సెక్రటరీ ఎం. రామ్ ప్రసాద్ రావు, భారత తపాలా శాఖలో దామాషా ప్రకారం పని చేసే గ్రామీణ తపాల సేవకులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఏ.ఓ. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వేంసూర్ మండలం మర్లపాడు గ్రామానికి చెందిన పిల్లి సర్వేష్ తనకు దివ్యాంగ ఫించన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం వికలాంగుల కాలనీకి చెందిన వేముల చంద్రకళ తాను ఆన్ లైన్ లో కొత్త కరెంట్ మీటర్ కోసం దరఖాస్తు చేసుకున్నా నని, సాధ్యమైనంత త్వరగా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల బెడదను నివారించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఏదులాపురం మున్సిపాలిటీ సూర్య మెజర్ న్యూస్: ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని టెంపుల్ సిటీ పరిసర ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు ఏదులాపురం మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ ఆదేశంలు ప్రకారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది వీధి కుక్కలు బెడదను నివారించడానికి ప్రత్యేక కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా 14 వీధి కుక్కలను పట్టుకోవడం జరిగినది. అని మరియు మిగతా ప్రాంతాలలో కూడా వీధి కుక్కల నివారించడానికి మున్ముందు కూడా ప్రత్యేక కార్యక్రమంలో చేపడతామని యదుల పురం మున్సిపాలిటీ కమిషనర్ తెలిపారు. మరికొన్ని వీధి కుక్కలు సాయి ప్రభాత్ నగర్ 1, 2 లో రచ్చబండ సెంటర్ ఇంకా కొన్ని కుక్కలు ఉన్నాయి. అవి కూడా పట్టుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కుక్కలన్నిటిని అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ కి తీసుకొని పోయి ఆపరేషన్ చేసి అడివిలో వదిలేస్తారు.